నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
మంగళవారం | 11 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com


## జహీరాబాద్‌లో ఘోర అగ్ని ప్రమాదం

**కాలి బూడిదైనా ఎలక్ట్రిక్ సామాన్లు**



**నవతెలంగాణ-జహీరాబాద్ :** జహీరాబాద్ పట్టణం అంబేడ్కర్ చౌరస్తా వద్ద గల శంకర్ ఎలక్ట్రానిక్స్ దుకాణంలో సోమవారం ఉదయం అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దాంతో దుకాణం లోని ఎలక్ట్రానిక్ పరికరాలు కాలి బూడిదయ్యాయి. ఉదయం ఐదు గంటల సమయంలో వాకింగ్‌కు వెళ్తున్న వాళ్లు ఈ మంట లను గమనించి.. ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సకా లంలో అగ్నిమాపక సిబ్బంది స్పందించడంతో పెను ప్రమా దం తప్పింది. కాగా అప్పటికే మంటలు పెద్ద ఎత్తున చెలరేగ డంతో చాలా ఎలక్ట్రానిక్స్ సామగ్రి కాలి బూడిదయింది. దాంతో ఆస్తి నష్టం భారీగా జరిగినట్టు తెలుస్తోంది. నష్టాన్ని అంచనా వేస్తున్నట్టు అధికారులు తెలిపారు.

## పత్తి కొనుగోళ్లల్లో ఏఈఓల సంతకాల ఫోర్జరీ

-మండల వ్యవసాయ అధికారిపై విచారణ
-హుస్నాబాద్ ఏడీఏ శ్రీనివాస్

**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ :** హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ లో సీసీఐ ద్వారా చేస్తున్న పత్తి కొనుగోల్లలో ఏఈఓల ఫోర్జరీ సంతకాలతో మండల వ్యవసాయ అధికారి అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలపై సోమవారం ఏడీఏ శ్రీనివాస్ హుస్నాబాద్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో విచారణ చేపట్టారు. హుస్నాబాద్ మండల ఏఈఓలతో సమావేశం ఏర్పాటు చేసి వివరాలను సేకరించారు. పందిళ్ళ, మీర్జాపూర్, మహమ్మదాపూర్ హుస్నాబాద్ క్లస్టర్ పరిధిలో సీసీఐలో పత్తి కొనుగోలు వివరాలను సేకరించారు. మండల వ్యవసాయ అధికారి ఫోర్జరీ చేసింది నిజమేనని నాలుగు క్లస్టర్ పరిధిలో 22 టోకెన్లు ఫోర్జరీ జరిగినట్లు ఏఈఓలు తెలిపినట్లు సమాచారం. నాలుగు క్లస్టర్ పరిధిలో సీసీఐ ద్వారా కొనుగోలు చేసిన వివరాలను ఇవ్వాలని మార్కెట్ అధికారులకు ఆదేశానిచ్చినట్లు ఏడీఏ తెలిపారు. సీసీఐలో పత్తి కొనుగోళ్లలో అవినీతి జరిగిందనే ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ అనంతరం చర్యలు ఉంటాయన్నారు.

## వీధి కుక్కల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు

-గ్రామంలో వీధి కుక్కల స్వైర విహారం
-చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి





**నవతెలంగాణ-కొమురవెల్లి**

వీధి కుక్కల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలైన ఘటన కొమురవెల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వద్దూరి శ్రీనిధ్ అనే చిన్నారిపై వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాలునికి సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు. గ్రామ యువకుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కారోబార్‌కు కుక్కలు, పందుల బెడద గ్రామంలో ఎక్కువగా ఉందని, వాటిని నివారించే చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కుక్కల దాడిలో అనేక మంది చిన్నారులు గాయపడ్డారని, పందుల బెడదతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల మహేష్, గొల్లపల్లి ఆంజనేయులు, గజ్జె అశోక్, ఏర్పుల శ్రీనివాస్, సానాది కరుణాకర్, పొట్లచెరువు బాబు, కొయ్యడ సంజీవులు, ఎక్కలదేవి వినయ్, సార్ల వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న న్యాల్‌కల్ జాతర ఉర్సు

**నేడు కుస్తీ కుస్తీ పోటీలు**



**నవతెలంగాణ-న్యాల్‌కల్**

న్యాల్‌కల్ పీర్ గైబు సాహెబ్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి దర్గాలో దస్తీలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. న్యాల్‌కల్, గుంజేటి గ్రామాల నుంచి గంధం ఊరేగింపుతో భక్తిశ్రద్ధలతో సమర్పించారు. రాత్రి దర్గాలో నిర్వహించిన ఖవాలి మజమా ఆకట్టుకుంది. కాగా హద్నూర్ పోలీసులు ఎస్సై చల్లా రాజశేఖర్ ఆధ్వర్యంలో జాతరకు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. జాతరలో భాగంగా నేడు కుస్తీ పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రల మల్లయోధులు తలపడనున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ అధ్యక్షులు యూనూస్ ఖాన్, సేవకులు మక్సుద్ అల్లి, భక్తులు వాజిద్, ముంగి సయ్యద్ షకీల్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## అంజిరెడ్డి విజయం కోసం కృషి చేయాలి



**నవతెలంగాణ-జోగిపేట**

పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎంపీ బీబీ పాటిల్ సూచించారు. సోమవారం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో అందోల్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు శిల్పారెడ్డి, మురళి యాదవ్, అనంత రావు కులకర్ణి, ప్రభాకర్ గౌడ్, ప్రభాత్, జగన్నాథం, జగదీశ్వర్, ముత్తిరెడ్డి, చంద్ర శేఖర్, పట్టణ పార్టీ అధ్యక్షులు శివశంకర్, ఆంజనేయులు, భూమయ్య, గాజుల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## వీరారెడ్డి వర్థంతి కార్యక్రమంలో జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్



**నవతెలంగాణ-మనూర్ :** మండలంలోని బెల్లాపూర్ గ్రామానికి చెందిన బి.వీరారెడ్డి నాల్గో వర్ధంతి సోమవారం జరిగింది. ఆ కార్యక్రమంలో జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్ గుజ్జిపు మచ్చేందర్ పాల్గొన్నారు. ఆయన వెంట నాయకులు అంజయ్య, సాగర్, అంబ్రేనాయక్, బస్వరాజ్, నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాచన్న స్వామి ఆలయంలో దుకాణాల వేలం పాట



**నవతెలంగాణ-కోహిర్**

మండలంలోని బడంపేట రాచన్న స్వామి ఆలయంలో దుకాణాలకు సంబ oధించి సోమవారం వేలంపాట నిర్వహించారు. రెండు పూజ సామాగ్రి దుకా ణాలు, ఒక టిఫిన్ సెంటర్, టెంట్ హౌస్, వ్యవసాయ భూమి 10.36 గుంటల భూమికి వేలంపాటలు నిర్వహించగా.. రానున్న మూడేండ్ల వరకు వర్తస్తుం దన్నారు. రూ.380000కు పూజా సామాగ్రి, టిఫిన్ సెంటర్ రూ.3,00,000, టెంట్‌హౌస్ రూ.186000, వ్యవసాయ భూమి రూ.303000కు వేలం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ సూపరింటెండెంట్ శివరాజ్, ఆలయ కార్యనిర్వహణాధికారి శివరుద్రప్ప, ఆలయ కమిటీ సభ్యులు దయానంద్ పటేల్, శ్రీపాల్, నాగేష్, రాజు, గ్రామ పెద్దలు రాచయ్య స్వామి,రాజన్న ప్రతాప్ రెడ్డి, రాచ న్న, వీరన్న, రాచన్న, రమేష్, ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విమాన భద్రతలో ట్రాఫిక్, మానవ తప్పిదాలే ముఖ్య సమస్యలు



**నవతెలంగాణ-పటాన్‌చెరు**

విమానయాన భద్రతలో పెరుగుతున్న విమాన ట్రాఫిక్, మానవ తప్పిదాలు, ప్రమాదాల ప్రాబల్యం వంటి ముఖ్యమైన సమస్యలు కీలక భూమిక పోషిస్తున్నాయని, వాటిని అధిగమించేలా మనం సాంకేతికను అభివృద్ధి చేసు కోవాలని ఐఐటీ హైదరాబాదులోని టిహెన్‌లో విశిష్ట సాంకేతిక అధికారి డాక్టర్ వెంకట సత్యానంద్ ముట్నూరి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ విభాగం ఆధ్వర్యంలో 'ఎయిర్ క్రాఫ్ట్ స్ట్రక్చరల్ సిస్టమ్ హెల్త్ మేనేజ్మెంట్, అడ్వాన్స్డ్ ఎయిర్ మొబిలిటీ' అనే అంశంపై సోమవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. తక్కువ, అధిక ఎత్తులో ఉన్న ఎయిర్ స్పేస్ ఆపరేషన్‌లకు సంబంధించిన డయాగ్నస్టిక్స్, ప్రోగ్నోస్టిక్స్ పద్ధతులపై విలువైన అంతర్దృష్టులను అదించారు. ఆయా సవాళ్లను అధిగమించడానికి వినూత్న పరిష్కారాల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఎయిర్ క్రాఫ్ట్ స్ట్రక్చరల్ హెల్త్ మేనేజ్ మెంట్, ఎయిర్ క్రాఫ్ట్ సిస్టమ్ హెల్త్ మేనేజ్మెంట్, ఎయిర్ ట్రాఫిక్, అర్బన్ ఎయిర్ మొబి లిటీ, అడ్వాన్స్ డ్ ఎయిర్ మొబిలిటీ వంటి కీలక రంగాలను డాక్టర్ ముట్నూరి విశదీకరించారు. అత్యంత సరళేతర విమానాల అప్సెట్ ప్రవర్తనను సంగ్రహించడం, నిజ సమజంలో ప్రమాద ప్రాంతాలను అంచనా వేయడం వంటి సమర్థవంతమైన ఎయిర్ ట్రాఫిక్ నిర్వహ ణకు చాలా అవసరమని స్పష్టీకరించారు. విజయవాడలో ఇటీవల సంభవించిన ఆకస్మిక వరదలు, అందులో డ్రోన్లు పోషించిన పాత్ర, వాటి విజయాలు, పరి మితులు, స్వయం ప్రతిపత్తి సాంకేతికతల ప్రభావాన్ని ప్రదర్శించడం వంటి ఆకర్షణీ యమైన కేస్ స్టడీల ను విద్యార్థులతో పంచుకు న్నారు. 'డేటా ఉన్నప్పుడు, కృత్రి మ మేధస్సు ఉంటుందని, సమాచార యుగం లో, మీరు ఏ డేటాను ఉత్పత్తి చేయబోతున్నారు?' అనే ఆలోచింపజేసే ప్రశ్నతో డాక్టర్ ముట్నూరి తన ఉపన్యాసాన్ని ముగిం చారు. తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ అక్తర్ ఖాన్ అతిథిని స్వాగతించి, ఇతర అధ్యాపకులతో కలిసి సత్కరించారు. డాక్టర్ నికుల్ జాని ఈ కార్యక్రమాన్ని సమన్వ యం చేయగా, మాజీ విభాగాధిపతి డాక్టర్ వి.హిమబిందు వందన సమర్పణతో ముగిసింది.

## వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ



**నవతెలంగాణ-జహీరాబాద్**

జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 30వ వనభోజన కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీ రాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, బాల్కొండ మాజీ శాసనసభ్యులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ ఈరవత్రి అనిల్, మాజీ మంత్రి జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చంద్రశే ఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పద్మశాలి కుల బంధువులు అందరూ ఐక్యమత్యంతో ఉంటూ జహీరాబాద్ పట్టణంలో అనేక రకాల స్వయం అభివృద్ధి కార్యక్ర మాలు చేస్తున్నారన్నారు. అంతేకాకుండా రాజకీయంగా ప్రతీసారి పురపాలక సంఘం ఎన్నికల్లో ముగ్గురు నలుగురు కౌన్సలర్‌లు జహీరాబాద్ పురపాలక సంఘంలో ప్రాతినిధ్యం వహిస్తుండడం ఆనందంగా ఉందన్నారు. పద్మశాలీల రాజకీయ ఎదుగుదలకృషి చేస్తాన మన్నారు. గత ప్రభుత్వ హయాంలో పద్మశాలి భవనం మంజూరైనప్పటికీ.. నిధుల కొరతతో అసంపూర్తిగా ఉన్నం దున దానిని సంపూర్ణంగా తీర్చిదిద్ది పద్మశాలి కుల బంధు వులకు అందించడానికి తన నిధుల నుంచి ఐదు లక్షలు మంజూరు చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సూచనల మేరకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలీల సంఖ్య మేరకు టికెట్లు కేటాయించుటకు నా వంతు సహకారాన్ని అందిస్తానన్నారు. ఈ కార్యక్రమ ంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ కార్యవర్గ సభ్యులు కర్దాస్ మనోహర్, గడ్డం నాందేవ్ మాజీ కౌన్సిలర్ పి. రాములు నేత, టీచర్ గుండ్ల మల్లన్న బండారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వయంకృషి రాష్ట్ర అవార్డు గ్రహీతమరెల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## డంపు యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలి

**ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం ఆగదు**

**సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**



**నవతెలంగాణ-గుమ్మడిదల**

మండలంలోని నల్లవల్లి పంచాయతీ ప్యారానగర్ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా గత ఆరు రోజుల నుంచి జరుగుతున్న ప్రజా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు స్పష్టం చేారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్యారానగర్ డంపింగ్ యార్డ్ ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సోమ వారం డిమాండ్ చేశారు. డంపు యార్డ్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న రైతులతో ప్రభుత్వం, కలెక్టర్ చర్చలు జరపకపోవడం శోచనియమన్నారు. తక్షణమే ప్రభుత్వం రైతులతో చర్చించాలన్నారు. ప్యారానగర్ డంపు యార్డుకు వ్యతిరేకంగా 13 గ్రామాల ప్రజలు ఆందోళన చెందు తుంటే.. ప్రభుత్వం ఎందుకు అంగాహన సభలు నిర్వహించలేదని విమర్శించారు. ప్రజలకు ప్రభుత్వం వాస్తవాలు ఎందుకు చెప్పడం లేదన్నారు. పోలీసు పహారాలో నిర్మాణం చేపట్టడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నిం చారు. చుట్టుపక్క గ్రామాల్లో అన్ని రోడ్లను పోలీస్ పికెట్టింగ్ లతో దిగ్బంధనం చేసి పోలీసు చెకోపోస్టులను ఏర్పాటు చేయడం చాలా విడ్డూ రంగా ఉందన్నారు. వెంటనే పోలీసు అవుట్ పోస్టులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పీసీబీ అధికారులు ఎలా పరిమిషన్ ఇచ్చారని ప్రశ్నిం చారు. గుమ్మడిదల, నర్సాపూర్, శివంపేట్ మండలాల్లో చాలా గ్రామాలు కాలుష్యం కోరల్లో చిక్కుకు పోతాయనారు. దాంతో భవిష్యత్ తరాలు కూడా అనారోగ్యం బారిన పడతా రని.. పిల్లలు కూడా అనేక రకాల సమస్యలతో జన్మిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. డంప్ యార్డ్‌కు వ్యతిరేక జరిగే పోరాటంలో సీపీఐ(ఎం) ముందు బాగానే ఉంటుందని, అండదండలు ఇస్తుందన్నారు.

## కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

- ప్రఖ్యాత రచయిత, దర్శకుడు, నటుడు తనికెళ్ల భరణి
- రెసోనెన్స్ గురుకుల పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు హాజరు



**నవతెలంగాణ-పటాన్‌చెరు**

'కష్టంతో కాకుండా ఇష్టంతో చదవండి ఉజ్వల భవిష్యత్తు మీ వెన్నంటే ఉంటుంది' అని ప్రఖ్యాత రచయిత, దర్శకుడు, నటుడు తనికెళ్ల భరణి విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. మండలంలోని నంది గామ శివారులో గల రెసో నెన్స్ గురుకుల స్కూల్ క్యాంపస్‌లో 'రెసో దర్పణ్' పేరుతో వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రఖ్యాత రచయిత, దర్శకుడు, నటుడు తనికెళ్ల భరణిబీ ప్రత్యేక అతిథిగా ఆయన హాజరై మాట్లాడు తూ.. గురువు అంధకారాన్ని తొలగించి జ్ఞానాన్ని అందిస్తాడ న్నారు. ఆస్తులను కొట్టేయొచ్చు కానీ జ్ఞానాన్ని ఎవరు దొంగ లించలేరని ఈ విద్యార్థి గోల్డెన్ పిరియడ్ లాంటిదన్నారు. చదువుతోపాటు ఆటపాటలపై దృష్టి పెట్టాలని, మీ మీద మీకు విశ్వాసం ఉన్నప్పుడే ఏదైనా సాధించగ లరన్నారు. ఇంగ్లీషు నేర్చుకోండని దానితోపాటు ప్రపంచంలోనే మధుం మైన భాష మన మాతృభాష అయిన తెలుగు భాషను మరువొద్దని సూచించారు. పటాన్‌చెరు రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఐఐటీ జేఈఈ, నీట్, జేఈఈ (మెయిన్స్ ం అడ్వాన్స్డ్), ఇతర ఇంజనీరింగ్, మెడికల్, కామర్స్, లా ప్రవేశ పరీక్షలలో శిక్షణ గొప్ప విషయమన్నారు. రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, తెలంగాణ అండ్ ఏపీ మేనేజి ంగ్ డైరెక్టర్ ఎన్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ.. ఈ వేడుక విజయాలను గుర్తించడమే కాకుండా ఉత్సాహంతో జరుపు కునే ఒక ప్రయాణం అన్నారు. అంకితభావం కలిగిన ఉపా ధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. విద్యా ర్థులకు మార్గనిర్దేశం చేయడంలో, స్ఫూర్తిని నింపడంలో ముందుంటున్నారని తెలిపారు.రెసోనెన్స్ స్కూల్‌ఆఫ్ ఎక్సలె న్స్‌లో ప్రేరణ, సంరక్షణ అనేవి కేవలం సంచలన పదాలు మాత్రమే కాదని, అవి మా విధానంలో అంతర్భా గాలని తెలి పారు. విద్యార్థులను విద్యాపరంగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఎదగడానికి ప్రోత్సహిస్తున్నామన్నారు. 'మీలో ప్రతి ఒక్కరూ మన గొప్ప కథలో ఓ అంతర్భాగం, ఈ ఆనందోత్స వాన్ని ముందుకు తీసుకెళ్దాం, ఉజ్వల భవిష్యత్తును సృష్టి ద్దాం. ఈ అద్భుత ప్రయాణంలో మీరు ఓ ముఖ్యమైన భాగ మైనందుకు హృదయపూర్వక ధన్యవాదాలు' అని తెలిపా రు. రెసో దర్పణ్‌లో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ప్రతిభ కనబ ర్చిన విద్యార్థులకు అవార్డులతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో రెసోనెన్స్ ఇన్‌స్టిట్యూషన్స్ తెలంగాణ అకడమిక్ డీన్ విద్యాసాగర్, మార్కెటింగ్ మేనేజర్ మార్కండేయులు, జనరల్ మేనేజర్ మల్లేశ్, జోనల్ ఇన్‌ఛార్జ్ వాణి, ప్రిన్సిపాల్ రామకృష్ణ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయానికి సహకరిస్తా

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర రాజనర్సింహ**



**నవతెలంగాణ-జోగిపేట**

శ్రీ కేతకి భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆల యానికి సహకారం ఉంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. సోమవారం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన హాజరై.. ఆలయ ంలో ప్రత్యేక పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. కమిటీ సభ్యుల కోరిన మేరకు కమ్యూనిటీ హాలు నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. అక్షమర్రి- జోగిపే ట మధ్యన బ్రిడ్జ్ నిర్మాణం పూర్తయిన తర్వాత అందోల్ ప్రాం తం మరో ఏడాది కాలంలో మరింత అభివృద్ధి చెందే అవకా శం ఉంటుందన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణం వల్ల ఈ ప్రాం తానికి కొంత నష్టం జరిగిందన్నారు. అనంతరం శ్రీ రాజరా జేశ్వర దేవాలయం ప్రక్కన నిర్మించిన శ్రీసీతారామ చంద్ర ఎడి ఆలయాల్లో మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ కేతకి భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయం వద్ద రంగంపేట పీఠాధిపతి మాదవానందస్వామి భక్తులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ మఠం బిక్షపతి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ అంజయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జి.మల్లయ్య, జీహెచ్ఎంసీ కార్పోరేటర్ పుష్పయాదవ్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ ఎస్.జగన్మో హన్‌రెడ్డి, జోగిపేట మార్కెట్ చైర్మన్ ఎం. జగన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎస్.కృష్ణారెడ్డి, మాజీ కౌన్సి లర్లు ఎస్.సురేందర్‌గౌడ్, ఆకుల చిట్టిబాబు, పట్లోళ్ల రేఖా ప్రవీణ్, కోరబోయిన నాగరాజు, దుర్గేష్, చందర్, హరికృష్ణ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్‌లు ఎం.మల్లికార్జున్, డిబి. నాగభూషణం, నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో యాదగిరి యాదవ్



**నవతెలంగాణ-పటాన్‌చెరు**

ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో రామచంద్ర పురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ బరిలో నిలిచారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమెలా సత్పతి సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలోని పట్టభద్రుల సమస్యల పరిష్కా రమే ప్రధాన ఎజెండాగా ప్రచారం నిర్వహించబో తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి నుండి నియో జకవర్గ స్థాయి వరకు గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడిగా, ఉప సర్పంచ్ గా, మండల పరిషత్ అధ్యక్షుడుగా, న్యాయవాదిగా, కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన అనుభవంతో పాటు 50 కంపెనీలలో కార్మిక నాయకుడిగా కార్మికుల సమ స్యలు పరిష్కారానికి అవిశ్రాంత కృషి చేసినట్టు చెప్పారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్సీలు అందరూ పట్టభద్రులను ఓట్ల కోసం వాడుకున్నారే తప్ప వారి సమస్యల పరిష్కారానికి ఏనాడు కృషి చేయలేదన్నారు. నాలుగు జిల్లాల పరిధిలోని ప్రతి పట్ట భద్రుడిని స్వయంగా కలిసి ఓట్లు అభ్యర్థిస్తానని తెలిపారు. అందరి ఆశీస్సులతో ఎమ్మెల్సీగా ఘన విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడెం మధుసుదన్ రెడ్డి, జర్నలిస్ట్ యాదగిరిగౌడ్, సందీప్ రెడ్డి, నాగమల్లేష్ లు పాల్గొన్నారు.

## తప్పులతడకగా బీసీ కుల గణన



**నవతెలంగాణ-సంగారెడ్డి**

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ కుల గణన తప్పులతడకగా ఉన్నదని బిసి సంఘాల నాయకులు మండిపడ్డారు. బీసీ ఐక్యవేదిక జిల్లా కార్యాలయంలో వివిధ కుల సంఘాల నాయకులు సోమవారం సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడ ుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ కుల గణన తప్పులతడకగా నిర్వహించారని, ప్రభుత్వం వెంటనే పునరాలోచించి బీసీ కులగనన స్పష్టంగా నిర్వహించాలన్నా రు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా బీసీ కులాల్లోని ప్రతి కుటుంబాన్ని గణించి పూర్తిస్థాయి కులగణన వివరాలను వెల్లడించి బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత చేసిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు జి. మణయ్య, మేదర మహేంద్ర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మహేంద్ర, రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున పాటిల్, నాయి బ్రాహ్మ ణ సంఘం జిల్లా అధ్యక్షులు మామిళ్ల నాగభూషణం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారాం, సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు కొప్పెరి వెంకట హరిహరికిషన్, కుమ్మర సంఘం రాష్ట్ర కార్యదర్శి కుమ్మరి సాయిలు పాల్గొన్నారు.

## ప్రాణాలు పోయినా సరే డంపింగ్ యార్డ్ నిర్మాణం చేపట్టనివ్వం

- ఆర్డీవో కార్యాలయం ముందు అఖిలపక్ష పార్టీల నాయకుల ధర్నా

**నవతెలంగాణ-నర్సాపూర్**

ప్రాణాలు పోయినా సరే నర్సాపూర్ అటవీ ప్రాంతంలో నిర్మిస్తున్న డంపింగ్ యార్డ్‌ను ఎట్టి పరిస్థితిలో నిర్మించనివ్వమని అఖిలపక్ష పార్టీల నాయకులు హెచ్చరించారు. సోమవారం డంపింగ్ యార్డ్‌ను వ్యతిరేకిస్తూ నర్సాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చని అటవీ ప్రాంతంతో పాటు అనేక గ్రామాలు ఈ డంపింగ్ యార్డ్ వల్ల కలుషితమయ్యే అవకాశముం దన్నారు. ఎట్టి పరిస్థితిలో డంపింగ్ యార్డ్‌ను నిర్మించనివ్వ మని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్. మాజీ కౌన్సిలర్లు బుచ్చేష్ యాదవ్, గోడ రాజేందర్, రమణ రావు, తంబళ్ల బిక్షపతి సూరారం నరసింహులు, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## సెల్‌ఫోన్ వాడకంతో ఎన్నో దుష్ప్రభావాలు






**నవతెలంగాణ-పటాన్‌చెరు**

ప్రస్తుతం వున్నటువంటి సమాజంలో చాలా మంది బంధాలు, భాంధవ్యాలకు విలువ ఇవ్వకుండా 'ఫోన్' తమ జీవితముగా గడిపేస్తున్నారని ఫోన్ వల్ల ఎన్నో దుష్ప్రభావాలు కలుగుతాయని భానూర్ మాస్టర్ మైండ్ ప్రిన్సిపాల్ కల్పన శేఖదార్ అన్నారు. మండలంలోని భానూర్ గ్రామంలో మాస్టర్ మైండ్ స్కూల్ ప్రిన్సిపాల్ కల్పన శేఖర్ దార్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఫోన్ వాడకంపై సామాజిక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఫోన్ అధికంగా వాడడం వల్ల కలిగే 'నోమోఫోబియ' పైన అందరికీ అవగాహన కలిగి ఉండాలన్నారు. అందుకోసమే తమ విద్యార్థులందరినీ చైతన్య పరిచే విధంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన ్నారు. ఈ సందర్భంగా యాజమాన్య బృందం ప్రిన్సిపాల్ కల్పన శేకదార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు రోడ్ షో, స్కిట్ ద్వారా ఫోన్ అధికంగా వాడడం వల్ల కలిగె నష్టాలను వాహనదారులకు అవగా హన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ శిరీష రెడ్డి, ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో బాలుడు మృతి



**నవతెలంగాణ-పాపన్నపేట**

విద్యుత్ షాక్‌తో ఓ బాలుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఢాక్యాతండా గ్రామ పంచాయతీ పరిధి ధనూజ తండాలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు...మండల పరిధిలోని నర్సింగరావుపల్లి తండాకు చెందిన కేతావత్ లక్ష్మణ్ పెద్ద కొడుకు అనిరుధ్ (5) ఆదివారం లక్ష్మణ్ బావమరిది నిశ్చితార్థం నిమిత్తం ఇదే మండలం ధనుజా తండాకు వెళ్లారు. అనిరుధ్ స్పీకర్ బాక్సుల ఆటో వద్ద ఉన్న ఓ వైర్‌ను చూడకుండా దానిపై కాలు పెట్టడంతో విద్యుత్ షాక్‌కు గురై కిందపడ్డాడు. వెంటనే అక్కడే ఉన్న కుటుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
మంగళవారం | 11 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

## నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కంగ్టి

మండలంలోని మూర్కుంజల్ గ్రామానికి చెందిన సాయిరెడ్డి నూతన గృహప్రవేశ వేడుక సోమవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో మాజీ ఎమ్మెల్యే భుపాల్ రెడ్డి పాల్గొని.. శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా వారికి శాలువాతో సన్మానించారు. అనంతరం పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులు అందించారు. చౌకన్‌పల్లి గ్రామానికి చెందిన పెంటయ్యకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.28,500, గాజులపాడ్‌తాండాకు చెందిన జాదవ్ సతీష్‌లకు రూ.18,500 సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నరసింహ రెడ్డి మాజీ సర్పంచ్ లు సాయిలు, గంగారాం, నాయకులు మాణిక్ రెడ్డి, సాయ గౌడ్, సాయిరెడ్డి, బాల్ రెడ్డి కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర్ రాజనర్సింహను సన్మానించిన నాగరాజు



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను అందోల్-జోగిపేట మున్సిపల్ 12వ వార్డు మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు ఆధ్వర్యంలో వార్డు యువ నాయకులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. సోమవారం వార్డు పరిధిలోని శ్రీ రాజరాజేశ్వర మందిరం పక్కన నూతనంగా నిర్మించిన శ్రీ రామచంద్ర ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వార్డులో రూ.1.40 కోట్లతో జరుగుతున్న అన్నాసాగర్ లింకు కెనాల్ పనులను మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉలువల శ్రీను,ఉలువల దుర్గేశ్, ఉలవల మల్లేశం, నాగులపల్లి దశరథ్, పిరగారి ప్రభు, అల్లే రాకేష్, ఉల్వల నాని,దాకూరి పాపయ్య, బండిగి శ్రీను, ఉలువల పవన్, సుమంత్, ప్రశాంత్, రఘురాం, బండి సత్తి, గున్న, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి ఓ వరం

నవతెలంగాణ-జహీరాబాద్

ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం లాగా ఉపయోగపడుతున్నదని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్‌కి చెందిన వాజీద బేగంకి రూ.15,000 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, నాయకులు అలీం తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి యువ ఖేల్ ఉత్సవ్ ప్రారంభం

నవతెలంగాణ-సంగారెడ్డి

మై భారత్ నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ సంగారెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్, సర్దార్ పటేల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువఖేల్ ఉత్సవ్‌లో భాగంగా అంబేద్కర్ స్టేడియంలో అండర్ 14-29 కేటగిరీ కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ ఆటలను జిల్లా రెవిన్యూ అధికారి పద్మజ జిల్లా క్రీడల అధికారి ఖాసీం బేగ్, పట్టణ సీఐ రమేష్ సోమవారం ప్రారంభించారు. దాదాపు 350 మంది క్రీడాకారులు హాజరయ్యారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ వైస్ చైర్మెన్ హరికిషన్, కబడ్డీ సెక్రటరీ హమ్మంత్ గౌడ్, జిమ్నాస్టిక్స్ కార్యదర్శి వెంకటేశం సంఘటన్ ప్రోగ్రాం ఇంచార్జ్ శేషవంత్ గౌడ్ ,క్రీడాసంఘం సంభ్యులు మచేందార్, రామాగౌడ్, కిష్టయ్య, సుభాష్, గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ మిత్రలను సద్వినియోగం చేసుకోండి



నవతెలంగాణ-న్యాల్‌కల్

ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బ్యాంక్ మిత్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంక్ కొత్తూరు బ్రాంచ్ మేనేజర్ తుల్జారాం సూచించారు. కెనరా కొత్తూరు (బి) బ్యాంక్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బీసీ పాయింట్ల ద్వారా రైతులు, పింఛన్‌దారులు లావాదేవీలు జరపాలన్నారు. 12 గ్రామాల్లో కెనరా బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్యాంక్ మిత్రల ద్వారా రూ.20 వేల వరకు లావాదేవీలు జరిపే అవకాశం ఉన్నదన్నారు. కాబట్టి ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## ఘనంగా ప్రకాష్ రాథోడ్, రాజుల జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

దిశా కమిటీ మెంబర్, యువజన జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రాథోడ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా బానాపూర్ రాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, నారాయణ జాదవ్, నెహ్రూ నాయక్, ఈశ్వరప్ప, అశోక్ పాటిల్, సోఫి, తదితరులు పాల్గొన్నారు..



## బీదర్ రోడ్డుకు మరమ్మతులు

నవతెలంగాణ-న్యాల్‌కల్

బీదర్ రహదారి ఆర్అండ్‌బి రోడ్డుపై అక్కడక్కడ పడిన గుంతలకు సోమవారం మర్మతులు చేపట్టినట్టు ఆర్అండ్‌బీ డీఈ శ్రీనివాస్ తెలిపారు. డాంబర్ వేస్తూ చక చకా పనులు చేపడుతున్నామన్నారు. రూ.5 కోట్లతో పనులు కొనసాగుతున్నా యన్నారు. కొత్తూరు(బి) - బీదర్ సరిహద్దు వరకు మరమ్మతులు పనులు చేపట్టినట్టు తెలిపారు.

## ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం



నవతెలంగాణ నారాయణఖేడ్‌రూరల్

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్ వేసి నిరుద్యోగులకు వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. విద్యారంగం అభివృద్ధి కావాలంటే నరేందర్ రెడ్డిని గెలిపించాలన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.



## సుల్తాన్‌పూర్‌లో చార్లెస్ వాకర్ పాస్నేట్ క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-చౌటకూర్

మండలంలోని సుల్తాన్‌పూర్ సీఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో చార్లెస్ వాకర్ పాస్నేట్ క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌కి ముఖ్య అతిథిగా డిసీసీ చైర్మెన్, సంగారెడ్డి పాస్టరేట్ ఇంచార్జ్ డా. రెవ జార్జ్ ఎబినేజర్ హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మెదక్ పట్టణంలో గల చర్చి ( మహాదేవాలయం) ఆసియా ఖండంలోనే రెండో అతిపెద్దది అన్నారు. ఈ చర్చి నిర్మించి వంద ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. క్రీడలు నిర్వహించడంతో ఆరోగ్యం బాగుంటుందని సంఘంలోని యువకులు ఒకరినొకరు కలుసుకోవడం వలన పరిచయాలు పెరుగుతాయని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటికే సుమారు 25 టీములు వచ్చాయన్నారు. ఈ క్రీడలు నిర్వహిస్తున్న సుల్తాన్పూర్ గురువులు ప్రభుదాస్‌ను, యూత్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాసరేట్‌ల గురువులు రవికుమార్, డేవిడ్, ప్రభాకర్, వివిధ గ్రామాల సంఘ నాయకులు సంజీవులు, పొట్టిగల్ల మోహన్, సత్యం, సూర్య కిరణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి



ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షా సమావేశం

నవతెలంగాణ-సంగారెడ్డి

స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ సమావేశ మందిరంలో జిల్లాస్థాయిలో ఎన్నికల ఏర్పాట్లపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ బూత్‌లు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్‌ఓలకు, ఏఆర్‌ఓలకు, పీఓలకు, ఏపీఓలకు మాస్టర్ ట్రైనీలతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణలో నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పంచుకోవాలని.. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాల న్నారు. ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్‌ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నోటిఫికేషన్‌లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసుకుంటే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందన్నారు. ఈనెల 11 తేదీన ఆర్‌ఓ లకు, ఏఆర్‌ఓలకు జహీరాబాద్, నారాయణఖేడ్, సంగారెడ్డి డివిజన్లలోనూ, 12, 13 తేదీల్లో పీఓలకు, ఏపీఓలకు ఆయా మండల ప్రధాన కార్యాలయాలలోను, 15 తేదీన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం శిక్షణకార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ సంగమేశ్వర్ నామినేషన్ల ప్రక్రియను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి, ట్రెయినీ కల్లెక్టర్ మనోజ్, జెడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డీపీఓ సాయిబాబా, ఎన్నికల నోడల్ అధికారులు, రెవెన్యూ డివిజినల్ అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .



## రత్నాపూర్ భవాని ఆలయాన్ని దర్శించుకున్న ఎంపీ

నవతెలంగాణ-న్యాల్‌కల్

రత్నాపూర్‌లో కొనసాగుతున్న భవాని మాత జాతరకు ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్.. కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం హాజరయ్యారు. ముందుగా గ్రామస్తులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీకి బసవేశ్వర్ చౌక్ నుంచి ఆలయం వరకు డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. చాల్కి-కర్ణాటక సరిహద్దు వయా రత్నాపూర్ మల్గి వరకు బీటీరోడ్డు చేయాలని గ్రామస్తులు ఎంపీకి వినతిపత్రం అందజేయగా.. బీటిరోడ్డు చేస్తానని హామీ ఇచ్చారు. పంచాయతీ, అంగన్వాడీ భవనం, గ్రామాభివృద్ధి చేయాలని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు శాంత్‌కుమార్ పాటిల్ ఇంటి ఆవరణంలో ఎంపీ తేనేటి విందును స్వీకరించారు. ఉత్సవ కమిటీ, గ్రామస్తులు పలువురు ఎంపీని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య శ్రేణులు తస్వీర్, పార్టీ మం డలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సిద్ధిలింగయ్య స్వామి, చంద్రప్ప, గౌసొద్దీన్, జనార్ధన్ రెడ్డి, రత్నాపూర్ శాంత్ కుమార్ పాటిల్, మాజీ ఎంపీటీసీ సురేం దర్, కాశీనాథ్, కళ్యాణ్‌రావు,రాజ్‌కుమార్ హలి తదితరులున్నారు.



## బీజేపీ పట్టభద్రుల సన్నాహక సమావేశం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని పద్మశాలి కల్యాణ మండపంలో బీజేపీ పట్టభద్రుల సన్నాహక సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్, టీచర్స్ అభ్యర్థులు అంజిరెడ్డి, కోమిరయ్యలకు ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందన్నారు. మాజీ ఎమ్మెల్యే రామచంద్రరెడ్డి మాట్లాడుతూ.. అందరు కష్టపడి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రవంలో నాయకులు జగన్నాథం, సుభాష్ రెడ్డి, కృష్ణారెడ్డి, సుదీర్ బండారి, శ్రీనివాస్ గౌడ్, పూల సంతోష్, రామ్ రెడ్డి, అరుణ కమలాస్, అప్సర్ దిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలి

- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

పోలీసు సిబ్బంది పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించి, కేసుల పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం స్టేషన్ రైటర్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. స్టేషన్ రైటర్స్ కొరతను అధిగమించడానికి జిల్లాలో కొత్తగా నియామ కమైన పోలీస్ కానిస్టేబుల్స్‌కు 3 రోజుల శిక్షణ తరగతులను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. సిబ్బంది ప్రతీ ఒక్కరు స్టేషన్ రికార్డుల గురించి తెలుసుకొని, పూర్తి అవగాహన కలిగి ఉండా లన్నారు. ప్రతి రికార్డ్, హిస్టరీ షీట్స్ అప్డేట్ చేస్తూ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. స్టేషన్ రైటర్స్‌గా పూర్తి బాధ్యతా యుతంగా వ్యవహరించి, ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేసే విధంగా ఎస్‌హెచ్‌ఓలకు సహకరిం చాలన్నారు. నేరం జరిగినట్లు ఫిర్యాదు అందుకున్న వెంటనే క్రైమ్ సీన్ కు చేరుకొని, నేరస్థలాన్ని ప్రొటెక్ట్ చేసి, నేరస్థల ఫోటోగ్రఫీ తీయించాలన్నారు. ఫిర్యాదు మొదలుకొని చార్జ్‌షీట్ వరకు ప్రతీ విషయాన్ని వివరంగా డ్రాఫ్ట్ చేస్తూ ఎదుటివారికి త్వరగా అర్థమయ్యేలా సింపుల్ పదజాలాన్ని వాడాలన్నారు. చిన్న కేసుల్లో వారం రోజుల లోపు చార్జ్ షీట్ దాఖలు చేసేవిధంగా



స్పీడ్ వర్క్ చేయాలని సూచించారు. నిందితులకు న్యాయస్థానం ముందు శిక్ష పడినప్పుడే ప్రజలకు పోలీసులపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, డీటీసీ డీఎస్పీ సురేందర్ రెడ్డి, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, నార్కోటిక్ ఇన్‌స్పెక్టర్ కిరణ్, కంట్రోల్ రూమ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, ట్రెయినీ ఎస్ఐలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

**పోలీస్ కార్యాలయంలో క్యాంటీన్ ప్రారంభం..**

సంగారెడ్డి జిల్లా పోలీసుల సంక్షేమమే ధ్యేయంగా జిల్లా పోలీసు కార్యాలయంలో కేఫ్టేరియా/ క్యాంటీన్‌ను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యాలయ సిబ్బంది పని ఒత్తిడి నుంచి సేదతీరడానికి కార్యాలయ ఆవరణలో కేఫ్టేరియా/ కాంటీన్‌ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. వివిధ పోలీస్ స్టేషన్ల నుంచి కార్యాలయానికి వచ్చిన సిబ్బంది సేదతీరడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ క్యాంటీన్ నందు నాణ్యతతో కూడిన ఛాయ్, స్నాక్స్ అందుబాటులో ఉంటాయని, జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది కార్యాలయాన్ని సందర్శించిన విజిటర్స్ కూడా ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవరావు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, సైబర్ సెల్ డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, డీటీసీ డీఎస్పీ సురేందర్ రెడ్డి, ఎఆర్ డియస్పీ నరేందర్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎస్.బి ఇన్‌స్పెక్టర్ విజయ్ కృష్ణ, ఐటి సెల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్, ఆర్ఐలు రామరావ్ (క్యాంటిన్ ఇంచార్జ్), రాజశేఖర్, కాంటీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రూ.3కోట్ల సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాల భవనం

- తండ్రితో కలిసి భూమిపూజ చేసిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి



నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని చిరాక్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి తన సొంత నిధులు రూ.3కోట్లతో నిర్మించనున్న ప్రభుత్వ పాఠశాల భవనానికి తన తండ్రి మాజీ ఎంపీపీ నారాయణరెడ్డితో సోమవారం భూమి పూజ చేయిం చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడు తూ.. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే తమ గ్రామంలో చరిత్ర కలిగిన ప్రభుత్వ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిందన్నారు.ఈ విషయాన్ని తన తండ్రి దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే గ్రామంలో ఏ సమస్యలు ఉన్నాయో వాటిని పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారన్నారు. దాంతో గ్రామస్తులందరి కోరిక మేరకు ఉన్నత పాఠశాల భవనాన్ని తన మిత్రుల సహకారంతో డాక్టర్ ఉజ్వల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించేందుకు నిర్ణయించామన్నారు.తన సంస్థ తరఫున ఇప్పటికే జహీరాబాద్ నియోజకవర్గంలో గతంలో కూడా తాగునీటి సరఫరా, వివిధ రకాల వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. అన్ని హంగులతో కూడిన భవనాన్ని విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే ప్రారంభోత్సవం చేసుకుంటామన్నారు. పాఠశాలలో లైబ్రరీ, ల్యాబ్ పరికరాలు, కంప్యూటర్ విద్య లాంటివి కూడా అందించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. గ్రామస్తులు సహకరించేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మహల్ సుభాష్ గుప్తా మాట్లాడుతూ.. చిరాకుపల్లి పాఠశాలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని.. గతంలో పదవ తరగతి పరీక్షా కేంద్రం ఇక్కడే ఉండేదన్నారు. ఉజ్వల రెడ్డి కుటుంబ సభ్యులు పాఠశాల భవన నిర్మాణానికి ముందుకు రావడం ఎంతో హర్షించేదగ్గ విషయమన్నారు. మాజీ ఎంపీటీసీ రాములు యాదవ్ ,పార్టీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డిలు మాట్లాడుతూ.. చిరాకుపల్లి గ్రామంతో పాటు తాండాల్లో కూడా పాఠశాల భవనాలు లేక ఇబ్బందులు జరుగుతున్నాయి. అలాంటి ప్రాంతాల్లో కూడా భవనాలను ఏర్పాటు చేసేందుకు ఉజ్వల రెడ్డి సంస్థ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. మాడిగి కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షద్ జమా పటేల్ మాట్లాడుతూ.. నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు నాటినుండి కూడా సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందు ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి అధ్యక్షత వహించగా నాయకులు శ్రీకాంత్ రెడ్డి, శుక్లవర్ధన్ రెడ్డి, మహమ్మద్ ముబీన్, నాగిరెడ్డి, మహమ్మద్ అక్బర్, అత్తార్ గోరీ, మల్లారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, నరసింహ గౌడ్, మల్లికార్జున్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు



నవతెలంగాణ-జోగిపేట

జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ అంజయ్య అన్నారు. జోగిపేటలోని శాఖా గ్రంథాలయాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.1.70కోట్లను మంజూరు చేసిందన్నారు. జిల్లాలోనే జోగిపేటను డిజిటల్ గ్రంథాలయంగా మార్చి ఆదర్శంగా తీర్చిదిద్దనున్నట్టు తెలిపారు. జోగిపేటలో రూ.60 లక్షలతో పనులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతోనే లైబ్రరీలకు నిధులు మంజూరయ్యాయన్నారు. పోటీపరీక్షలకు అవసరమైన మెటీరియల్‌ను కూడా అందుబాటులో ఉంచుతున్నామన్నారు. అనంతరం జోగిపేట బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలల్లో, పెద్ద గ్రామపంచాయతీలలో రీడింగ్ రూమ్‌లు నిర్వహిస్తే ప్రతినెల రూ.1000 అందిస్తామన్నారు. పాఠశాల తరపున శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బండి కృష్ణ, జిల్లా పీఆర్‌టీయు అధ్యక్షుడు ఎ.మాణయ్య, జోగిపేట పీఆర్‌టీయు అధ్యక్షుడు నరోత్తం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు, కోషికే రాజశేఖర్, అనీల్, మధు, గుర్రం కృష్ణ నందులు పాల్గొన్నారు.

### ఖేలో భారత్ క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమం

నవతెలంగాణ-సంగారెడ్డి

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సంగారెడ్డి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేలో భారత్ క్రీడోత్సవాలు 2025 ముగింపు కార్యక్రమం సంగారెడ్డిలోని శాంతినగర్ సెయింట్ ఆంథోనీ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అలివేలి రాజు హాజరయ్యారు. అనంతరం క్రీడా కారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సద్భావన తెలంగాణ ప్రాంత సహ ప్రముఖ్ చక్రవర్తుల రామకృష్ణ, పూర్వ కార్యకర్త సంగమేశ్వర్, విభాగ్ సంఘటన కార్యదర్శి బోడ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయంలో రాణించాలంటే ఓపిక ముఖ్యం



నవతెలంగాణ-జహీరాబాద్

రాజకీయాల్లో రాణించాలంటే ఓపిక చాలా ముఖ్యమని జహీరాబాద్ మాజీ ఎంపీపీ కింగ్ మేకర్ నారాయణరెడ్డి అన్నారు. చిరాక్‌పల్లి గ్రామంలో సోమవారం విలేకరులతో మాట్లాడు తూ.. తాను కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎంపీ బాగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నరసింహారెడ్డి, మాజీ మంత్రులు మహమ్మద్ ఫరీదోద్దీన్, గీతారెడ్డిలకు కూడా ఎన్నికల ఏజెంట్‌గా వ్యవహరించి వారి గెలుపునకు ఎంతో కృషి చేసినట్టు తెలిపారు. నేటి రాజకీయంలో ఎవరికి కూడా సేవా దృక్ప థం, ఓపిక లేదని.. దాంతోనే పార్టీలు కూడా విచ్ఛిన్నమవుతు న్నాయన్నారు. గతంలో ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే తాము నాయకుల వద్దకు.. గ్రామాలకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించినందు వల్లనే నేడు కూడా జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉందన్నారు. ప్రస్తుతం రాజకీయాల్లో చాలా మార్పులు చోటుచేసుకుంటున్నాయన్నారు. పార్టీలో ఉన్న కొందరు నాయకులు కక్ష సాధింపు చర్యలు చేపట్టడంతో నష్టం చేకూరుతున్నదన్నారు. రాబోవు రాజుల్లో పార్టీలో ప్రక్షాళనలతో పాటు కట్టుదిట్టమైన క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు అధిష్టానం ముందుకు రావాలని అప్పుడే పార్టీ మరింత బలప డుతుందని హితవు పలికారు. నాటినుండి నేటివంకు కూడా తమ గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తమ కుటుంబం ఎప్పుడూ ముందుంటుం దన్నారు. తన బాటలోనే తన కుమారుడు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి కూడా కొనసాగడం నాకు ఆనందంగా ఉందన్నారు. తన కుమారుడు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి తన ఫౌండేషన్ పేరిట గత 15ఏండ్లుగా జహీరాబాద్ పార్లమెంటు పరిధిలో శాసనసభ పరిధిలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. ఇది తనకు గర్వంగా ఉందన్నారు. రాబోవు రోజుల్లో ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించి వారి మన్నలను పొందాలన్నారు.

## మహాధర్నాకు తరలివెళ్లిన దళిత నాయకులు



నవతెలంగాణ-చౌటకూర్

హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద సోమవారం నిర్వహించిన మహాధర్నాకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి దళిత నాయకులు, కేవీపీఎస్ మండలాధ్యక్షులు లింగంపల్లి రాజు ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్‌లో దళితులకు అన్యాయం జరిగిందని.. అందుకే రాష్ట్ర నాయ కత్వం ఈ ధర్నాకు పిలుపునిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గంగారాం, వెండికోల్ గ్రామ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు బేగరి కుమార్, శివంపేట గ్రామానికి చెందిన శ్రీనివాస్, మొగులయ్య తదిత రులు వాహనాలు ఏర్పాటు చేసుకొని హైదరాబాద్ మహా ధర్నాకు బయలుదేరారు.

నవతెలంగాణ
మెదక్
మంగళవారం | 11 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

## మూడో వ్యక్తి ప్రమేయం ఉండవద్దు

- ప్రజావాణిలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



**నవతెలంగాణ-మెదక్**

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. ఉదయ్ కుమార్ రెడ్డి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగిం చుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలన్నారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గర య్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఎన్నికలలో ప్రజలు సామరస్యంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేయాలని ఆయన తెలిపారు.

## రసాయన టాలెంట్ టెస్ట్‌లో వెల్దుర్తి విద్యార్థి

**నవతెలంగాణ-వెల్దుర్తి**



జిల్లాస్థాయి భౌతిక రసాయన టాలెంట్ టెస్ట్ గతంలో నిర్వహించగా వెల్దుర్తి హై స్కూల్ విద్యార్థి జగ్గ శ్రీ చరణ్ మూడో బహుమతి గెలుపొందారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్ చేతుల మీదుగా బహుమతితో పాటు ప్రశంస పత్రం అందజేసినట్లు ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య తెలిపారు. వెల్దుర్తి పాఠశాలను జిల్లా స్థాయిలో నిలిపినందుకు పాఠశాల తరపున పాఠశాల ఉపాధ్యాయుల బృందంతో కలిసి అభినందనలు తెలియజేయడం జరిగిందన్నారు. ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు వెంకటస్వామి, చార్లెస్, అమూల్యలను అభినందించారు.

# రైతుభరోసా కోసం రైతన్నల ఎదురు చూపులు

- అపహాస్యం పాలైన పంట పెట్టుబడి సాయం.
- టకి.. టకి ఏమైందని అన్నదాతల మండిపాటు
- బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులలో రైతన్నలు


**నవతెలంగాణ-శివ్వంపేట**

పంట పెట్టుబడి సాయం కోసం ప్రభుత్వం అందించే రైతుభరోసా కోసం రైతన్నలకు ఎదురు చూపులు తప్పడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పటైన నాటి నుంచి నేటి వరకు కూడ రైతుభరోసా సక్రమంగా అందించిన దాఖలాలే కనబడటం లేదు. రైతన్నలకు నూతన సంవత్సర కానుకగా రైతుభరోసా అందిస్తాం.. సంక్రాంతికి అన్నదాతలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్ రైతుభరోసా డబ్బులు రైతుల ఖాతాలలోకి.. జనవరి 26న జెండా వందనం రోజున రైతుల ఖాతాలలో టకి.. టకి మంటు రైతుభరోసా డబ్బులు పడతాయంటూ ఊరిస్తూ వస్తున్న కాంగ్రెస్ సర్కార్ మాటలకు రైతులు ఎంతో మురిసిపోయారు. కానీ ఆశలు పెట్టుకున్న అన్నదాతలకు పంట పెట్టుబడి సాయం అందించడంలో పూర్తిగా విఫలమైందనే చెప్పక తప్పదు. పంటల సాగుకోసం రైతులు ఎవరి వద్దకు వెళ్లి అప్పు తెచ్చుకోకుండా ప్రభుత్వమే రైతులకు పెట్టుబడి సాయం అందించి ఆదుకోవాలని పుట్టిన ఆలోచననే రైతుబంధు సాయం. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు సాయం రోహిణి కార్తె రాగానే వానాకాలం డబ్బులు, డిసెంబర్ మొదటి వారంలోనే యాసంగి డబ్బులు రైతుల ఖాతాలలో జమ చేసేవారు. వారం పది రోజులలోనే ఆన్‌లైన్ పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతుకు రైతుబంధు సాయం అందించేవారు. ఎప్పుడో అన్నదాతల ఖాతాలలో ప్రభుత్వం డబ్బులు జమ చేసిన విషయం ఏదైనా పనిమీద బ్యాంకుకు వెళ్తే ఒక విస్తు పోయే విషయంగా మీకు రైతుబంధు డబ్బులు జమయ్యాయని బ్యాంకు అధికారులు చెపితే రైతన్నలు ఆనందంతో మురిసిపోయేవారు. కానీ రైతుభరోసా డబ్బులు ఖాతాలలోని వచ్చాయేమోనని ఆశతో రైతులు ప్రస్తుతం బ్యాంకులు చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారు.

### రైతుభరోసా అంటేనే ఆశ లేకుండా పోయింది

పంట పెట్టుబడి సాయం కోసం మొగులుకు మొఖం పెట్టి చూడాల్సిన పరిస్థితులొచ్చాయని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట పెట్టుబడి సాయాన్ని ఇప్పుడిస్తున్న ఎకరాకు 10 వేల సాయం సరిపోదని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పెట్టుబడి సాయం ఎకరాకు 15 వేలకు పెంచి అందిస్తామని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే నమ్మి ఓట్లేసిన అన్నదాతలను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆగమామం చేస్తుందని ప్రతిపక్ష పార్టీల నాయకులు గగ్గోలు పెడుతున్నారు. రైతుభరోసా డబ్బులంటేనే అన్నదాతలకు ప్రభుత్వంపై ఆశలేకుండా పోయిందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.






### బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నాం..



రైతుభరోసా డబ్బులు ఖాతాలలో పడ్డాయేమోనని ఆశతో బ్యాంకుల చుట్టూ తిరిగితే, పడలేవని అధికారులు చెపుతున్నారు..నాట్లు వేసి రెండు నెలలు ఐనాగాని ప్రభుత్వం ఇంతవరకు పెట్టుబడి సాయం అందించలేదు. త్వరగా రైతుభరోసా సాయం ఖాతాలలో జమచేయాలి.

నాగ్యారి యాదగిరి. లింగోజిగూడ.

### నెలాఖరు వరకు రైతులందరికి డబ్బులు జమ



మండలంలో 7624 మంది రైతులకు రైతుభరోసా డబ్బులు జమయ్యాయి. ఎకరాల లెక్కన మిగతా 11 ,364 మంది రైతులకు విడతల వారిగా బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమ అవుతాయి. ఈ నెలాఖరు లోపు రైతులందరికి ప్రభుత్వం ద్వారా రైతుభరోసా డబ్బులు తప్పకుండ అందజేయబడతాయి. రైతులెవరు కూడ ఆందోళన చెందొద్దు.

ఏఓ లావణ్య.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**నవతెలంగాణ-మెదక్**

మండలంలోని రాజు పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మార్గం మల్లేశం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన మరి కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరి వెంట మెదక్ మండల నాయకులు మార్గం నాగరాజు, రాజు, కొట్టే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**నతెలంగాణ-చిన్న శంకరంపేట**



రేణుక మాత ఆలయంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం మండలంలోని సూరారం గ్రామంలో అమ్మవారి ఉత్సవాలలో భాగంగా గణపతి హెూమం, రేణుక మాత కళ్యాణంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాన సత్యనారాయణ, శంకరంపేట తాజా మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, రామాయంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగా నరేందర్, రాజా మాజీ గ్రామ సర్పంచ్ నీరజ పవన్ గౌడ్. అరుణ, సబిత తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతుల కళ్యాణానికి సర్వం సిద్ధం

- ముస్తాబవుతున్న శివాలయం

**నవతెలంగాణ-శివ్వంపేట**



మండల కేంద్రమైన శివ్వంపేటలో వెలసిన హరిహర మల్లికార్జున స్వామి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణ మహెూత్సవ వేడుకలకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామస్తుల సహకారం, శివస్వాముల సహాయంతో ఈ నెల 12న వ్యాస పూర్ణిమ బుధవారం ఉదయం 9 గంటలకు వైభవోపేతంగా, భక్తుల సమక్షంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శివపార్వతుల కళ్యాణ మహెూత్సవ వేడుకకు, కళ్యాణ వేడుకలను తిలకించేందుకు విచ్చేయనున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. మానవ జగత్తుకే తల్లిదండ్రులైన శివపార్వతుల కళ్యాణ వేడుకలకు హాజరయ్యే భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని భక్త జనులందరు తప్పకుండ హాజరు కావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరాలుంటే తెలపాలి

- మెదక్ అదనపు కలెక్టర్ నగేష్

**నవతెలంగాణ -మెదక్**



మెదక్ మండలంలోని రాజ్ పల్లి, హవేలీ ఘనపూర్ మండలంలో మద్దుల వాయి గ్రామాల పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. మండలం లోనిరాజ్ పల్లి, హవేలీ ఘనపూర్ మండలం మద్దుల వాయి గ్రామాల పోలింగ్ స్టేషన్‌ల ఏర్పాటులో భాగంగా వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల అభ్యంతరాలపై సోమవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ, మద్దుల వాయి రాజ్ పల్లి పోలింగ్ స్టేషన్ల డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసుకోవడం జరిగిందని, మద్దుల వాయు (08) పోలింగ్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. 8 వార్డులు ఉన్నాయని 189 పురుష ఓటర్లు ఉండగా, 231 మహిళా ఓటర్లు ఉన్నారని వివరించారు. రాజ్ పల్లిలో 10 వార్డులకు గాను 10 పోలింగ్ స్టేషన్స్ ఏర్పాటు చేయగా 959 పురుష ఓటర్లు, 1097 మహిళా ఓటర్లు ఉన్నారని వివరించారు. పోలింగ్ స్టేషన్‌ల ఏర్పాటుకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ యాదయ్య, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆర్డిఓ లు రమాదేవి, జయచంద్రారెడ్డి, మహిపాల్ రెడ్డి, రాజకీయ పార్టీ ప్రతినిధులుపాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు.. ఒకరికి గాయాలు

**నవతెలంగాణ-నార్సింగి**



ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టగా ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని జాతీయ రహదారి 44 సరోజినీ నగర్ వద్ద చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం జప్తి శివునూరు గ్రామానికి చెందిన బోయిన బాల మల్లయ్య (60) ఆదివారం నందగోకుల్ గ్రామంలో శుభ కార్యక్రమానికి హాజరై సాయంత్రం తిరుగు ప్రయాణమయ్యాడు. మార్గ మధ్యంలో నార్సింగి మండల శివారులోని సరోజినీ నగర్ వద్ద జాతీయ రహదారి వద్దకు చేరుకోగానే నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న కారు డ్రైవర్ ఉప్పు ప్రవీణ్ కుమార్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీ కొట్టాడు. దీంతో బాలమల్లయ్య రోడ్డుపై పడి తలకు తీవ్ర గాయమై, ఎడమ కాలు విరిగింది. గాయపడిన మలల్లయ్యను చికిత్స నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు.

## ఫైరింగ్ రేంజ్ భూమిని పరిశీలించిన ఏఆర్ డీఎస్పీ

**నవతెలంగాణ-నార్సింగి**

మెదక్ జిల్లా పోలీసుల ఫైరింగ్ రేంజ్ కోసం మండల పరిధిలోని మల్లన్న గుట్ట వద్ద ఐదు ఎకరాల భూమిని గతంలో కేటాయించారు. సోమవారం ఏఆర్ డీఎస్పీ రంగనాథ్, స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సర్వేయర్ శ్రీకాంత్‌లు కేటాయించిన స్థలాన్ని పరిశీలించి హద్దులను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా పోలీసులకు ఫైరింగ్ అభ్యాసం కోసం సిద్దిపేటకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు జిల్లాలోనే స్థలం కేటాయించడం హర్షించ దగ్గ విషయమన్నారు. పై అధికారుల ఆదేశాల మేరకు మల్లన్న గుట్ట వద్ద త్వరలోనే జిల్లా పోలీసుల కోసం ఫైరింగ్ అభ్యాసం మొదలు పెడతామన్నారు.



## మూడు శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

- బేడ బుడగజంగం జిల్లా అధ్యక్షులు సీహెచ్ నరసింహులు

**నవతెలంగాణ-మెదక్**



మూడు శాతం రిజర్వేషన్ ఇవ్వాలని మెదక్ జిల్లా బేడ బుడగ జంగం జిల్లా అధ్యక్షులు సిహెచ్ నర్సింలు కోరారు. ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరసింహులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగననలో బేడ బుడగ జంగాలకు ఒక్క శాతం రిజర్వేషన్ కల్పించడం బాధాకరమన్నారు. బేడ బుడగజంగ కులానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు బెడగ బుడగ జంగం వర్గీకరణలో ఏ క్యాటగిరిలో చేర్చడం సంతోషకరమన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని పిల్లల ఉన్నత చదువుల కోసం ఉద్యోగ అవకాశాల కోసంగానీ రాజకీయంగా ఎదగటానికి మూడు శాతం రిజర్వేషన్ కేవలం బుడగ జంగాలకే కావాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర దాసు డిగ్రీ నర్సింలు, దుర్గయ్య, భుజంగం, ఆంధ్ర సాయిలు నూనె పోచయ్య, భాజ దాదయ్య, ఎల్లప్ప భాస్కర్ నరసింహులు గోపాల్ శ్రీశైలం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కుల గణన తప్పుడు సర్వే

- రిసర్వే చేసిన తర్వాతే ఎన్నికలు జరపాలి
- మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ చంద్ర గౌడ్,
- మాజీ మున్సిపల్ చైర్మెన్ అశోక్ గౌడ్

**నవతెలంగాణ-నర్సాపూర్**



కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన బిసి కుల గణన సర్వే తప్పుడు సర్వే అని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే సునీత రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మరోసారి మోసం చేసిందని మండి పడ్డారు. 51 శాతం ఉన్న బీసీలను 46 శాతానికి తగ్గించిందన్నారు. దీంతో ఒకేసారి ఐదు శాతం రిజర్వేషన్ తగ్గిందని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు సర్వే నిర్వహించి ఒకే సారి 21 లక్షల బీసీలను తగ్గించి సర్వే చేసిందన్నారు. అదే పార్టీకి చెందిన నాయకులు సైతం సర్వేను వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ఎకంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ తప్పుడు సర్వే చేశారంటూ సర్వే పత్రాలను తగలబెట్టిన విషయాన్ని వారు గుర్తు చేశారు. అన్ని పార్టీల్లో ఉన్న బీసీలంతా ఏకమై తప్పుడు సర్వే చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారన్నారు. నర్సాపూర్ అడవి ప్రాంతంలో డంపింగ్ యార్డ్ నిర్మాణం చేపట్టడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లో డంపింగ్ యార్డ్ నిర్మాణం చేపట్టనివ్వమని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో శివంపేట మాజీ ఎంపీపీ హరికృష్ణ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, శివంపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణ గౌడ్, నాయకులు రింగుల ప్రసాద్, ఆంజనేయులు, సేనాధిపతి, రవి, నాగరాజు, మానేయ తదితరులు ఉన్నారు.

## అనాధలైన ఇద్దరు కూతుళ్లకు రైల్వే ఉద్యోగి ఆర్థిక సాయం

- రైల్వే ఉద్యోగి లంబరాజు యాదవ్

**నవతెలంగాణ-తూప్రాన్**

మాసాయిపేటకు చెందిన తల్లిదండ్రుల మరణంతో అనాధలైన ఇద్దరూ ఆడ కూతుళ్లకు రైల్వే ఉద్యోగి లంబ రాజు యాదవ్ ఆర్థిక సాయం అందించారు. తూప్రాన్ మున్సిపాలిటీకి చెందిన 11వ వార్డు పడాలపల్లి గ్రామానికి చెందిన లంబ రాజు ఆధ్వర్యంలో ఇద్దరికి ఆర్థిక సాయం అందించారు. తూప్రాన్ డివిజన్ పరిధిలోని మాసాయిపేట మండల కేంద్రంలో ఆదివారం వెంగలి అనిత అనారోగ్యంతో అకాల మరణం చెందారు. వెంగలి అనిత భర్త కర్ణ గత నాలుగు సంవత్సరాల క్రితం కరోనాతో మరణించారు. అప్పటి నుండి తల్లి అనిత కూలీ పనులు చేసుకుంటూ తన ఇద్దరి కుమార్తెల ను పోషిస్తూ, చదివిస్తున్న ది. కానీ ఇప్పుడు తల్లి అనిత రెండు రోజుల క్రితం మరణించారు. తల్లి అంత్యక్రియలు కూడా చేయలేని పరిస్థితిలో ఆ కూతుర్లు దాతల సహాయంతో అంత్యక్రియలు పూర్తి చేశారు. వెంగలి అనిత, కర్ణల సంతానం మానసిక దివ్యాంగులైన ఇద్దరు ఆడపిల్లలు అనాధలైనారని, సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ,రైల్వే ఉద్యోగి లంబ రాజు యాదవ్ స్పందించారు. తూప్రా న్ మున్సిపాలిటీ 11వ వార్డు పడాలపల్లికి చెందిన వ్యక్తి వారి ఇంటికి వెళ్లి, ఇద్దరు కూతుళ్లను పరామర్శించి, వారికి ఆర్థిక సాయంగా రూ 5 వేలు, 25 కిలోల బియ్యం అంద జేశా రు.పడాలపల్లి కౌన్సిలర్ బొంది వెంకట్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాజు యాదవ్, పి. రాజు, కే.సు దర్శ న్, యల్.మలేష్ యాదవ్, వెంగలి మహేష్, రాజు, దుర్గప తి, బొంది మల్లికార్జున్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎం అండ్ హెచ్ఓ

**నవతెలంగాణ-నార్సింగి**



మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ నవీన్‌తో పాటు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి రికార్డులను, వైద్యం కోసం వచ్చే అవుట్ పేషెంట్ రికార్డులను, ల్యాబ్ రికార్డులను, టీబీ ప్రోగ్రాంను పరిశీలించారు. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరిగేలా సిబ్బంది చొరవ చూపాలన్నారు. బాధలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రేమతో ఉత్తమంగా సేవలు అందించాలన్నారు. టీబీ నిర్మూలనకు సూచనల మేరకు సిబ్బంది ప్రత్యేక కృషి, చొరవ చూపాలని సూచించారు. ఆరోగ్య కేంద్ర సిబ్బంది పని తీరు, పరిశుభ్రత పై ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీ రాం సంతృప్తిని వ్యక్తం చేశారు. మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రేఖ, డాక్టర్ రవి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## జంతు సంక్షేమంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

- పశు పోషణ ప్రాముఖ్యతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు
- పశుసంవర్థక శాఖ ఎడి జనార్దన్ రావు

**నవతెలంగాణ-నర్సాపూర్**



పట్టణ సమీపంలోని జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు పశు పోషణ ప్రాముఖ్యతపై సోమవారం వ్యాసరచన పోటీలతో పాటు జంతు సంక్షేమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. హింస నివారణ సంఘం, పశుసంవర్థక శాఖ మెదక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పశుసంవర్థక శాఖ ఏడి జనార్దన్ రావు, ఎంఈఓ తారా సింగ్, ప్రధానోపాధ్యాయులు విఠల్ లు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంతు సంక్షేమంలో విద్యార్థుల పాత్ర కీలకమని , జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధుల నివారణకు తీసుకోవలసిన పలు జాగ్రత్తలను విద్యార్థులకు వారు తెలియజేశారు. అదేవిధంగా రేబిస్ వ్యాధి నివారణపై విద్యార్థులు తీసుకోవలసిన పలు జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్థక సిబ్బంది రామకృష్ణ, గోవర్ధన్, ఇక్బాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ తోటల పెంపకంపై సూచనలు

- ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ కృష్ణ

**నవతెలంగాణ-వెల్దుర్తి**



మండలంలో ఏర్పాటుచేసిన ఆయిల్ ఫామ్ తోటలను ఆయిల్ ఫామ్ ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ కృష్ణ సోమవారం సందర్శించి రైతులకు సలహాలు, సూచనలు చేశారు. మండల పరిధిలో ఎలుకపల్లి గ్రామ శివారులో సత్యనారాయణ గౌడ్ ఆయిల్ ఫామ్‌ను సందర్శించి మొక్కల ఎదుగుదలకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా పలు ఆయిల్ ఫామ్ ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ కృష్ణ మాట్లాడారు. మొత్తం 150 ఎకరాల ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించడం జరిగిందన్నారు. మెదక్ జిల్లాలో 900 ఎకరాలలో రైతులు ఆయిల్ ఫామ్‌ను సాగు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ఆయిల్ ఫామ్ ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో దోహదపడతాయన్నారు. ఆయిల్ ఫామ్ ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం పూర్తి స్థాయి సబ్సిడీ అందజేయడం జరుగుతుందన్నారు. మూడు సంవత్సరాల తర్వాత తోటలు పరిపక్వం చెంది రైతుకు లాభాలు చేకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణతో పాటు మరి కొంతమంది ఉన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో ఓటర్ల జాబితా

**నవతెలంగాణ-శివ్వంపేట**



మండలంలో జరగనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబందించిన ఓటరు ముసాయిదా జాబితాను ఎంపీపీ కార్యాలయ ఆవరణలో సోమవారం ప్రదర్శించారు. మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలు, జడ్పీటీసీ ఎన్నికకు సంబందించిన ఓటరు జాబితాలను ప్రదర్శించినట్లు అసిస్టెంట్ జిల్లా ఎన్నికల ఆథారిటీ అధికారి ఎంపీడీఓ నాగేశ్వర్ తెలిపారు. ఎంపీటీసీ పరిధిగా ఓటర్ల వివరాలను కూడ అందులో పొందుపరిచారు. అల్లీపూర్ ఎంపీటీసీలో పురుషులు 1525,మహిళలు 1571, చిన్నగొట్టిముక్కుల పురుషులు 1345, మహిళలు 1384, చెంది పురుషులు 1549, మహిళలు 1680, దొంతి పురుషులు 1603,మహిళలు 1748, గోమారంలో పురుషులు 1906, మహిళలు 2027, నవాబ్ పేట పురుషులు 991, మహిళలు 1037, కొంతాన్ పల్లి పురుషులు 1555, మహిళలు 1721, పాంబండ పురుషులు 1342, మహిళలు 1401, పిల్లుట్ల పురుషులు 1437,మహిళలు 1553, పెద్దగొట్టిముక్కుల పురుషులు 1279, మహిళలు 1371,శివ్వంపేట్ పురుషులు 1138, మహిళలు 1211, గూడూరు పురుషులు 997,మహిళలు 984 ఉన్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు మండలంలో మొత్తం 34, 336 మంది ఓటర్లు జాబితాలో ఉన్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి తిరుపతి రెడ్డి, కార్యాలయ సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు నరేందర్ రెడ్డి, మంద స్వామి, కార్యదర్శులు నగేష్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెదక్‌లో విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల యాత్ర, సభ

- విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ యాత్రను విజయవంతం చేయండి
- మెదక్ జిల్లా టీవీఏసి జెఏసి చైర్మెన్ బీ.ఎన్.స్వామి



**నవతెలంగాణ-తూప్రాన్:** విద్యుత్ శాఖలో ఉన్న 20 వేల మంది ఆర్టిజన్ ఉద్యోగులను కన్వర్షన్ చేయాలని టీవీఏసి జేఏసీ మెదక్ జిల్లా చైర్మన్ బి.ఎన్.స్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మి కులందరూ కూడా ఒక టీవీఏసి జేఏసీగా ఏర్పాటై, తెలం గాణ రాష్ట్రంలో టిజిఎస్పిడిఎల్, పీజీఎన్పిడిసిఎల్ ఆఫీసు ముందు, రాష్ట్రంలో ఉన్న అన్ని సర్కిల్ ఆఫీసుల ముందు వివిధ రకాలుగా నిరసన కార్యక్రమాలు చేపట్టిన విషయం విధి తమే. అయినా కూడా అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు యాజ మాన్యం నుండి ఎలాంటి స్పందన రాకపోవడం వలన చేపట్టిన కన్వ ర్షన్ యాత్ర ఉమ్మడి జిల్లాలకు చేరుకొని 11వ తేదిన ఉదయం 11 గం టలకు ఎస్ఈ కార్యాలయం వద్ద సభను నిర్వహిస్తున్నామని తెలిపా రు. కావున జిల్లాలోని ఆర్టిజన్ కార్మికులు పెద్ద ఎత్తున వచ్చి కన్వర్షన్ యాత్ర సభ లో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీ నర్ ఎస్.దుర్గేష్, జాయింట్ సెక్రెటరీ చంద్ర భానప్ప, సోషల్ మీడియా కన్వీనర్ జిన్నా నాగరాజు, పాల్గొన్నారు.

## శివ నామస్మరణలతో మారుమోగిన తుక్కాపూర్

**నవతెలంగాణ-కొల్చారం**



శివ నామస్మరణలతో మండలంలోని తుక్కాపూర్ గ్రామం సోమవారం మారుమోగింది. మహా శివరాత్రి సందర్భంగా శివ భక్తులు గ్రామంలో ఏర్పాటు చేసిన మహా పడిపూజ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తుక్కాపూర్ గ్రామ సన్నిధానం గురుస్వామి శ్రీశైలం, సన్నిధానం స్వాములు అలాగే వివిధ గ్రామల శివ స్వాములు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

- టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి



**నవతెలంగాణ-సిద్ధిపేట**

గ్రాడ్యుయేషన్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. సిద్ధిపేటలోని పొన్నాల దాబాల వద్ద కరీంనగర్‌లో నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలుకు వెళ్తున్న ఆమెను పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఘన స్వాగతం పలికి, సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాల పట్ల అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రెటరీ దేవులపల్లి యాదగిరి, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మల యాదగిరి, నంగునూరు మండల అధ్యక్షులు తప్పెట శంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదారి మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఇథనాల్ పరిశ్రమ అనుమతులు రద్దు చేయాలి

- రాష్ట్ర సచివాలయంలో సీపీఐ(ఎం) వినతిపత్రమందజేత..



**నవతెలంగాణ-బెజ్జంకి**

భవిష్యత్తులో మండలంలోని మానవ మనుగడకు ముప్పుగా వాటిల్లనున్న మండల పరిధిలోని గుగ్గిల్ల, పోతారం గ్రామ శివారుల్లోని ఇథనాల్ పరిశ్రమల అనుమతులను రద్దు చేయాలని సోమవారం హైదారాబాద్ యందు రాష్ట్ర సచివాలయంలో ప్రిన్సిపల్ సెక్రటరీ హమ్మద్ నదీమ్‌కు సీపీఐ(ఎం)పార్టీ అధ్వర్యంలో మండల కమిటీ సభ్యుడు సంగ ఎల్లయ్యతో కలిసి వినతి పత్రమందజేసినట్టు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అమరవీరుల స్థూపానికి నివాళ్లు..

- మహేష్ కుమార్ గౌడ్



**నవతెలంగాణ-సిద్ధిపేట**

కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా నామినేషన్ వేస్తున్న సందర్భంగా కరీంనగర్ వెళ్తున్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సిద్ధపేట అవరవీరుల స్థూపం వద్ద సోమవారం నివాళులు అర్పించారు. ఆయనతో పాటు మంత్రి జూపల్లి కృష్ణారావు, షబ్బీర్ అలీ కూడా ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రెటరీ గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎన్నారై నాయకులు గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి, నాయిని నరసింహారెడ్డి, నరేష్, విజయ్ కుమార్, బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ



**నవతెలంగాణ-వర్గల్**

మండల కేంద్రం లోని భ్రమరాంభిక కేత మ్మ సమేత మల్లికార్జున స్వామి వారి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వ హించారు. నూతన విగ్ర హ ప్రతిష్ట నిర్వహించిన ఆలయాన్ని ఎమ్మెల్సీ యాదవరెడ్డి దర్శించుకున్నారు. వారికి యాదవ సోదరులు ఘనస్వాగతం పలికా రు. స్వామివారిని దర్శించుకున్న యాదవ రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బాలమల్లు యాదవ్, గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, బీఆర్ఎస్ నాగరాజు, గణేష్, మురళి, యాదవ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 102 వాహనం ద్వారా ఆసుపత్రికి రోగుల తరలింపు



**నవతెలంగాణ-సిద్ధిపేట**

రాష్ట్రం ప్రభుత్వం కొత్తగా ఎన్‌సీడీ ప్రోగ్రాం ద్వారా బీపీ, షుగర్, క్యాన్సర్ పేషెంట్లును 102 వాహనాల ద్వారా సిద్ధిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స చేయించుకోవడానికి తీసుకురావడం జరుగుతుంది. మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ తెలిపారు. ఆదివారం రాత్రి ఆయన మాట్లాడుతూ తీసుకురావడమే కాకుండా డాక్టర్లు పేషెంట్లను పరిశీలించిన తర్వాత వారిని మళ్లీ 102 వాహనాల ద్వారా గ్రామాల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందని, గ్రామాల్లో ఉండే ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట కోఆర్డినేటర్ హరి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి ఆశీర్వదించండి

- ఎమ్మెల్సీ అభ్యర్థి కూర రఘోత్తంరెడ్డి



**నవతెలంగాణ-సిద్ధిపేట**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మరోసారి బరిలో నిలుస్తున్నానని, ఉపాధ్యాయులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎస్‌టీయూ, ఇతర ఉపాధ్యాయ సంఘాల ఎమ్మెల్సీ అభ్యర్థి కూర రఘోత్తంరెడ్డి కోరారు. సోమవారం సిద్ధిపేట నుంచి తన శ్రేణులతో కరీంనగర్ తరలివెళ్లి, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తన నామినేషన్ను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 36 ఏండ్లుగా విద్యారంగ అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేశానన్నారు. మరోసారి అవకాశం ఇస్తే ఉపాధ్యాయులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని, ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు వెంకట్రాజ్యం, భూపాల్, తదితరులు పాల్గొన్నారు.

## హెూటల్ నర్సింలు గౌడ్ కుటుంబానికి పరామర్శ



**నవతెలంగాణ-మర్కుక్**

మండలంలోని ఎర్ర వల్లి గ్రామానికి చెందిన హెూటల్ పంజాల నర్సింలు గౌడ్ (58) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. సోమవారం మర్కుక్ మాజీ ఎంపీపీ పాండు గౌడ్, మాజీ జెడ్పీటీసీ రామచంద్రం యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కమ్మరి బాలరాజు, నాయకులు తుమ్మ కృష్ణ, రామ్మోహన్ రెడ్డి, పరశురాం, స్వామి, తదితరులున్నారు.

## విద్యాధరి క్షేత్రంలో వైభవంగా వార్షికోత్సవ వేడుకలు



**నవతెలంగాణ-వర్గల్**

ప్రసిద్ధ వర్గల్ విద్యాధరి క్షేత్రంలో సోమవారం వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ వ్యవస్థాపక చైర్మెన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, అలంకరణ, చండీ హెూమం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. నిత్యం అమ్మవారి నామస్మరణతో మార్మోగుతుండగా, ఆధ్యాత్మిక వాతావరణం వెల్లువిరు స్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరిలో భగవన్నామస్మరణ, ఆధ్యాత్మిక చింతన అలవర్చడం తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు పొద్దుటూరి నరసింహారావు, దాచేపల్లి వెంకట కృష్ణారావు, బొమ్మిడాల సత్యనారాయణ, గంగా శ్రీనివాస్ గుప్త, ఇర్రి మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని తోట దగ్ధం

- అయిల్ పామ్, కొబ్బరి చెట్లు, డ్రిప్ పైపులు దగ్ధం



**నవతెలంగాణ-నంగునూరు**

నంగునూరు గ్రామ శివారు ధూల్మిట్ట రోడ్డులో గ్రామానికి చెందిన పెద్ది రత్నమాల, కోసర లావణ్య అలియాస్ పెద్ది మల్లికలకు చెందిన అయిల్ పామ్ తోట, కొబ్బరి చెట్లు, డ్రిప్ పైపులు సుమారు ఐదు ఎకరాల వరకు సోమవారం మధ్యాహ్నం సమయంలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని దగ్ధం కావడం జరిగింది. ఫైర్ ఇంజిన్‌కు సమాచారం ఇవ్వడంతో ఫైరు ఇంజిన్ వచ్చి మంటలు అర్పడం జరిగింది. అప్పటికే స్థానికులు చెట్ల కొమ్మలతో మంటలు విస్తరించకుండా చర్యలు చేపట్టారు. బాధితులు నష్టపోయినా పంటకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. సంఘటన స్థలాన్నీ రాజగోపాల్ పేట పోలీసులు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లింగం సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఓటర్ లిస్టు డ్రాఫ్ట్ పబ్లికేషన్ ముసాయిదా జాబితా

**నవతెలంగాణ-నంగునూరు**

నంగునూరు మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు గాను ఓటర్ లిస్టు డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఆవిష్కరణ చేశారు. సూపరిండెంట్ ప్రభాకర్ రావు, సిబ్బంది ఆధ్వర్యంలో నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేశారు.



## నేషనల్ హైవే పనులను వేగంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి



**నవతెలంగాణ-సిద్ధిపేటకలెక్టరేట్**

జిల్లా కలెక్టరేట్‌లో నేషనల్ హైవే ఇంజనీర్, కాంట్రాక్టర్, రెవెన్యూ మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మెదక్ ఎల్కతుర్తి నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా సిద్ధిపేట నుంచి జిల్లా పరిధి చివరి ప్రాంతం వరకు నేషనల్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చెయ్యాలని తెలిపారు. ముఖ్యంగా హుస్నాబాద్ టౌన్ లో వాటర్ పైప్ లైన్, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేసి జంక్షన్ డెవలప్ మెంట్ పనులు మొదలు పెట్టాలని తెలిపారు. మున్సిపల్ శాఖ అధికారులు కాంట్రాక్టర్‌లకు ప్రోత్సాహం అందించాలని తెలిపారు. అలాగే పందిల్ల దగ్గర బ్రిడ్జి పనులు నిర్మాణంలో వేగం పెంచాలని బ్రిడ్జి నిర్మాణం పూర్తైనా పనుల్లో ట్రెంచ్ వర్క్ ఒక వారం లో పూర్తి చెయ్యాలి. పందిల్లా-కుచన్‌పల్లి వద్ద టోల్ గేట్ నిర్మాణానికి రెవెన్యూ అధికారుల సహకారంలో భూసేకరణ పనులు పూర్తి చెయ్యాలని, గ్రావెల్ ఫిల్లింగ్ కొరకు ఇతరాత్ర శాఖల నుంచి అన్ని అనుమతులు తీసుకోవాలని తెలిపారు. రోడ్ వెంబడి దేవాలయాల వలన కొంత పనులు ఆగడం వలన వాటి గూర్చి స్థానిక ప్రజలతో సానుకూలంగా చర్చించి ప్రోసిజర్ ప్రకారం షిఫ్ట్ చెయ్యాలని తెలిపారు. అందరు అధికారుల సమన్వయము తో నేషనల్ హైవే పనులు పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షాలో హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, నేషనల్ హైవే ఏఈలు అనురాగ్, శ్రీనివాస రావు, కాంట్రాక్టర్ నేమి చందు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

- 25మందికి రూ.12,500ల జరిమానా
- గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి



**నవతెలంగాణ-గజ్వేల్ రూరల్**

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి అన్నారు. సోమవారం మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మందికి జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మురళి మాట్లాడుతూ గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మందికి, రూ.12 వేల500జరిమానా విధించా మన్నారు. సిబ్బందితో గత కొన్ని రోజుల గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డుప్రాంతాలలో వాహనా లుతనిఖీనిర్వహించమన్నారు. 25 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా బ్రీత్ ఎనలైజర్ తో నిర్ధారణ చేశామన్నారు. విచారణ చేసి 25మందికి రూ.12వేల500జరిమాన విధించారన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్లో పార్టీ కోసం కష్టపడుతున్నాం..

- మాకే ప్రాధాన్యత ఇవ్వాలి
- పీసీసీకి డీసీసీ విజ్ఞప్తి



**నవతెలంగాణ-గజ్వేల్**

గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమంత కష్టపడుతున్నామని డీసీసీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ పర్యటనలో భాగంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకుపోయారు. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడి ఓట్ల శాతం పెంచినట్లు ఆయన దృష్టికి తీసుకుపోయారు. గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, నాయకులు భాస్కర్, భూమిరెడ్డిలు కష్టపడి పార్టీని బలోపేతం చేస్తున్నమన్నారు. కష్టపడ్డ వారిని గుర్తించాలని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఫాములు ఇవ్వాలని ఆయన దృష్టికి తీసుకుపోయారు. ఆ ముగ్గురు నలుగురితో వచ్చేది ఏమీ లేదని పార్టీకి నష్టం వస్తుందని ఆయన అన్నారు. పార్టీలో అలజడి సృష్టిస్తున్నారని వారికి ప్రాధాన్యతి ఇవ్వవద్దని కోరారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌తో పాటు గజ్వేల్ నియోజకవర్గంలో 9 మండలాల్లో ఉన్న ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, రెండు మున్సిపల్ గజ్వేల్, తూప్రాన్ స్థానాలను గెలిపించుకుంటామన్నారు. ఈ విషయంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తమకు భరోసా ఇవ్వాలని డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి విజ్ఞప్తిగా వచ్చే ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అన్ని స్థానాలు గెలుచుకుంటుందని సమాధానం ఇచ్చారు.

## జిల్లాలో భౌతికరసాయన శాస్త్ర ప్రతిభ పరీక్ష

**నవతెలంగాణ-సిద్దిపేట**

టీటీసీ భవన్‌లో జిల్లా స్థాయి భౌతిక రసాయన శాస్త్ర ప్రతిభ పరీక్ష ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని 26 మండలాల నుండి మండల స్థాయిలో మొదటి మూడు స్థానాలు పొందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో మొదటి స్థానంలో జేడ్పీహెచ్ఎస్ జక్కాపూర్‌కు చెందిన లిఖిత కు40 మార్కులకు 39 మార్కులతో జిల్లా ప్రథమ స్థానంలోనూ, జేడ్పీహెచ్ఎస్ ఇందిరానగర్ ఎండి ఆయానుకు 39 మార్కులతో రెండవ స్థానంలోనూ, జేడ్పీహెచ్ఎం జక్కాపూర్ ఇ.సౌమ్యకు 38 మార్కులు, టీఎస్ ఎంఎస్ ఇర్కోడ్ ఆర్ .సూర్య తేజ కు 38 మార్కులతో తృతీయ స్థానం పొందారు. వీరందరూ కూడా రాష్ట్రస్థాయిలో నిర్వహించే టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారు. ఈ సందర్భంగా డిఈఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ నిర్వహించిన టాలెంట్ టెస్ట్ వినూతనంగా ఉందని, భవిష్యత్తు అంతా కూడా ఇంటర్నెట్ చుట్టూ తిరుగుతుందని, అందరు కూడా డిజిటల్ లిటరేట్స్ కావాలని సూచించారు. సెక్టోరియల్ అధికారి రామస్వామి, జిల్లా పరీక్షల విభాగం అధికారి షౌకత్ అలీ, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, ఎఫ్ సి ఎస్ టి ఫోరం అధ్యక్షులు సాదత్ అలీ, ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలి

- కేసీఆర్ క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్‌ను నిలిపివేయాలి
- ఎన్నికల రిట్నింగ్ అధికారికి వినతి పత్రం
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు గరిపల్లి రాములు



**నవతెలంగాణ-సిద్దిపేటరూరల్**

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన బీఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గరిపల్లి రాములు అన్నారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామంలో జరుగుతున్న కేసీఆర్ క్రికెట్ వాలీబాల్ టోర్నమెంటును నిలిపివేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి కాంగ్రెస్ మండల నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ పట్టించకుండా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా రాఘవపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న వారిపై అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి క్రికెట్ వాలీబాల్ టోర్నమెంట్ ను నిలిపివేసి వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి శివకుమార్ ,బీసీ సెల్ మండల అధ్యక్షులు వెంకట్, కాంగ్రెస్ నాయకులు అంజిరెడ్డి, తదితరులున్నారు.

## పార్టీని బలోపేతం చెయ్యండి

- మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**నవతెలంగాణ-గజ్వేల్**

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. గజ్వేల్ పట్టణంలో పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్రావు నాయకత్వంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని స్థానాలను కాంగ్రెస్ కైవాసం చేసుకోవాలని సూచించారు. అనంతరం బండారు శ్రీకాంత్రావు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి నాయిని యాదగిరి, నాయకులు మల్లారెడ్డి, మొనగారి రాజు, బాబా, మామిడి కృష్ణ, కప్ప భాస్కర్ పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న నేతలు



**నవతెలంగాణ-గజ్వేల్**

గజ్వేల్ పట్టణంలోని రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం మహెూత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తుండగా, సోమవారం అభిషేకం, హెూమం కుంకుమార్చనలు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లి ఆలయ సముదాయంలో మహిళలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, అమ్మవారి నామ స్మరణతో మార్మోగింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు గౌడ సంఘం ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు . ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ రాజమౌళి మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందన్నారు. గజ్వేల్ గౌడ సంఘం అధ్యక్షులు లింగంగారి రాజా గౌడ్. రాజశేఖర్ శర్మ పంతులు మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో గౌడ సంఘం కమిటీ సభ్యులు పంజాల గణేష్ గౌడ్, సింగీతం అశోక్ గౌడ్, జంగం శ్రీనివాస్ గౌడ్, జంగం శ్రీనివాస్ గౌడ్, జంగం బలరాం గౌడ్, తాళ్ల నాగరాజుగౌడ్, పాల్గొన్నారు.

## సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి



**నవతెలంగాణ-కొండపాక**

సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే అంత మంచిదని కుకునూర్ పల్లి ఎస్ఐ శ్రీనివాస్, గజ్వేల్ షీటీమ్ బృందం ఏఎస్ ఐ శ్రీరాములు, మహిళ కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్‌లు అన్నారు. సోమవారం కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగోల్ జిల్లా పరిషత్ హై స్కూల్" విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాలపై, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో,షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిదని వారు పేర్కొన్నారు. మహిళల భద్రతకు పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని తెలిపారు. సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల్ ఎంఈఓ బచ్చలి సత్తయ్య, స్కూల్ హెడ్మాస్టర్ వెంకటయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## హార్టికల్చరల్ యూనివర్సిటీలో డ్రోన్ సెంటర్ ఏర్పాటు

- ఉద్యాన పంటల్లో డ్రోన్‌ల వినియోగం



**నవతెలంగాణ-ములుగు**

కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, ధక్ష పీఆర్‌టీఓ, రిమోట్ పైలట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ అధికారులతో సోమవారం కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీలో డ్రోన్ సెంటర్ ఏర్పాటు, ఉద్యాన పంటల్లో డ్రోన్‌ల వినియోగం గురించి చర్చించడాని, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీ ఎస్‌కెఎల్‌టిజిహెచ్‌యు పరిపాలనా కార్యాలయంలో గౌరవనీయులైన వైస్-ఛాన్సలర్ డాక్టర్ డి.రాజి రెడ్డి అధ్యక్షతన ప్రాథమిక సమావేశం జరిగింది. చర్చల సందర్భంగా, ఉద్యాన పంటలకు డ్రోన్ టెక్నాలజీ అప్లికేషన్లలో సహకారాన్ని పెంపొందించడానికి కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌తో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయు) ఏర్పాటు చేయాలని ప్రతిపాదించబడింది. అదనంగా, ప్రధాన ఉద్యానవన పంటలలో డ్రోన్ ఆధారిత అప్లికేషన్ల కోసం ఖచ్చితమైన వ్యవసాయ పద్ధతులను నిర్ధారించడానికి ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని (ఎస్ఓపి) అభివృద్ధి చేయడంపై చర్చలు జరిగాయి. పంట పర్యవేక్షణ, తెగులు నియంత్రణ, పోషక నిర్వహణ కోసం డ్రోన్ వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడం ద్వారా ఉద్యాన రంగంలో సాంకేతికతను అభివృద్ధి చేయడం, ఈ సమావేశం యొక్క లక్ష్యం. ఈ సమావేశంలో జి.వి.సుబ్బా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌బీ రామకృష్ణ, జనరల్ మేనేజర్, ధక్షబీ డా.వినోద్ కులకర్ణి, మాజీ సీనియర్ సైంటిస్ట్ (హార్టికల్చర్), ఎఫ్‌పిఓ.ఉద్యాన విశ్వవిద్యాలయ అధికారులు డా.ఎ. భగవాన్, రిజిస్ట్రార్, డా.ఎం. రాజశేఖర్, డీన్ ఆఫ్ హార్టికల్చర్, డాక్టర్ డి. విజయ, డి.ఎస్.ఎ, డా.ఎన్.సీనివాసన్, సిఓఈ, డాక్టర్ జి.పి.సునందిని, డాక్టర్ కె.వీరాంజనేయులు పాల్గొన్నారు.

## వైశ్యులు సేవల్లో ముందుంటారు

- ఉప్పల శ్రీనివాస్ గుప్త
- ఐవీఎఫ్ ఆధ్వర్యంలో ఫ్రీజర్ అందజేత




**నవతెలంగాణ-గజ్వేల్**

గజ్వేల్ ప్రభుత్వ దావఖాన వద్ద సోమవారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు గోలి వెంకటేశం, కీర్తిశేషులు తోట భూమలింగం, కీర్తిశేషులు ఆది మూలం రాములు జ్ఞాపకార్థం, ఫ్రీజర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త, మున్సిపల్ మాజీ చైర్మెన్ రాజమౌళి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని వైశ్యులు వ్యాపార రంగంతో పాటు సేవారంగంలో ముందు ఉంటారని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో గజ్వేల్ వైశ్య నాయకులు తోట బిక్షపతి, గోలి సంతోష్, ఆదిమూలం నారాయణ సౌజన్యంతో ఫ్రీజర్ అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరి సత్యనారాయణ, కొడిప్యాక నారాయణ, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నేతి శ్రీనివాస్, యువజన అధ్యక్షులు ఎస్ సీ సంతోష్, పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**నవతెలంగాణ-మద్దూరు:** రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండలంలోని వంగపల్లి గ్రామంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మేక మల్లేశంతో కలిసి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి వుట్ల శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ముస్యాల మనోహర్, జాయింట్ సెక్రెటరీ తోడేంగల భాస్కర్, మాజీ సర్పంచ్ రామడుగు బాలరాజు, మండల సీనియర్ నాయకులు దొంతి రాజిరెడ్డి ఎర్రబచ్చల బిమయ్యా, చల్ల లక్ష్మీ నరసింహ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రబచ్చల గణేష్, పందుగ వేణు, తదితరులు పాల్గొన్నారు,



## విజయవంతంగా ముగిసిన క్రీడోత్సవ్ ఆటల పోటీలు



**నవతెలంగాణ-గజ్వేల్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గజ్వేల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేలో భారత్ క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమం స్థానిక బీఎంఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సామాజిక సమరసతా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆకుల నరేష్ బాబు, ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్య పాల్గొని ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులంతా మొబైల్ ఫోన్లను విడిచి క్రీడల్లో పాల్గొనాలనే ఉద్దేశంతో ఏబీవీపీ ఖేలో భారత్ క్రీడోత్సవ్ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతున్నాయన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడల్లో పాల్గొని దేశ భవిష్యత్తుకై ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవులపల్లి మహేందర్, మహిళా కన్వీనర్ లలితఅఖిల, ఖేల్ కన్వీనర్ కళ్యాణ్, చందు, గురు మహేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పంప్ హౌస్ పనుల జాప్యంపై ఆగ్రహం

-పంప్ హౌస్ పనులు వేగవంతం చేయాలి
-వారం రోజుల్లోగా చెరువుల్లోకి నీళ్లు రావాలి
-ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే హరీశ్ రావు



**నవతెలంగాణ-నంగునూరు**

సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలం ఘనపూర్‌లో నిర్మిస్తున్న ఘనపూర్ పంప్ హౌస్ నిర్మాణ పనుల జాప్యం పై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఇరిగేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా ఇప్పటికి విద్యుత్ సరఫరా అందించామని, అందుకు అవసరం అయిన భూసేకరణ చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నామని పనులు ఎందుకు జరగడం లేదన్నారు. పనులు వేగవంతం చేసి ఈ నెలకారులో పనులు పూర్తి చేసి పంప్ హౌస్‌ను అందుబాటులోకి తేవాలని కోరారు. అదేవిధంగా ఇప్పటికే రంగనాయక సాగర్ కుడి కాలువ ద్వారా నీళ్ల విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. నంగునూరు మండలంలోని కాలువల ద్వారా అన్ని చెరువులు నీళ్లు చేరే విధంగా అధికారులతో సమన్వయం కావాలని, నాయకులు అందుకు చొరవ చూపి రైతులకు మేలు జరిగేలా చూడాలన్నారు.

## కాలనీల్లో సమస్యలను తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్**



హుస్నాబాద్ పట్టణంలో పలు కాలనీల్లోని బస్ స్టాండ్ పరిసరాలను సోమవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. కాలనీలో స్థానికులతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో హెూటల్ వద్ద టిఫిన్ చేస్తున్న మహిళల ప్రయాణికులతో ముచ్చటించారు. బస్ స్టాండ్ పరిసరాల్లో రోడ్ వైన్డింగ్‌లో కొంత భాగం పోయే షాపులను పరిశీలించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**నవతెలంగాణ-కొండపాక**



రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు ఆయన సంఘటన రాజీవ్ రహదారి కుకునూరుపల్లి బస్టాండ్ వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గురువన్నపేట గ్రామనకి చెందిన బచ్చలి సత్తయ్య (56) కుకునూర్ పల్లి గ్రామానికి పని నిమిత్తం వచ్చి తిరిగి వెళ్తుండగా బస్సు స్టాప్ సమీపంలో హైదరాబాద్ నుంచి వస్తున్న కారు బైక్‌ని బలంగా ఢీకొనటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న కొండపాక "108"సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ రమేష్ సంఘటన స్థలానికి వెళ్లి తీవ్రంగా గాయపడిన సత్తయ్యను అంబులెన్సులో ప్రాథమిక చికిత్స అందిస్తూ గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుడిని పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధం

**నవతెలంగాణ-రాయపోల్**



ప్రమాదవశత్తు రెండు గడ్డివాములు దగ్ధమైన సంఘటన రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన నామసాని ఆంజనేయులు, నామసాని సదానందం లు తమ ఇంటి సమీపంలో పశువుల మేత కోసం వేసిన రెండు గడ్డివాములు ఆదివారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు వాటికి నిప్పు పెట్టడంతో అవి దగ్ధమయ్యాయి. స్థానికులు చూసి వెంటనే పోలీస్ సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. బాధిత రైతులు మాట్లాడుతూ రెండు గడ్డివాములు దగ్ధం కావడంతో సుమారు రూ.లక్ష రూపాయల వరకు నష్టం కలిగిందని వాపోయారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**నవతెలంగాణ-మర్కుక్**



మండల పరిధిలోని వరదరాజ్ పూర్ గ్రామంలోని వరదరాజుల స్వామి దేవాలయంలో పూజారుల కుటుంబానికి చెందిన నల్ల తీగ లక్ష్మమ్మ (90) కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గత పది రోజుల క్రితం మృతి చెందింది. సోమవారం మండల మాజీ ప్రజా ప్రతినిధులు ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, గ్రామానికి చెందిన దుర్గా రెడ్డి మృతురాలి కుమారులైన వర్దాచారి గోపాల చారి పురుషోత్తమచారిలను పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో,ఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహెరా నరేష్, మాజీ ఉపసర్పంచి మహేష్, కనకయ్య, నాగేష్ తదితరులున్నారు.

## బీసీ డిక్లరేషన్ మరిచిన కాంగ్రెస్

-ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ ఒంటేరు ప్రతాపరెడ్డి

**నవతెలంగాణ-గజ్వేల్**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడానికి అనేక మాయమాటలు చెప్పిందని అందులో బీసీ డిక్లరేషన్ ఒకటని ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి మర్చిపోయినట్టు ఉందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు వెళ్లాలని సూచించారు. బీసీలను మోసం చేస్తే సహించేది లేదన్నారు. కేసీఆర్ హయంలో బీసీలకు తగిన గౌరవం దక్కిందని ఆయన గుర్తు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్, పార్టీ నాయకులు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, బెండ మధు, పాండు గౌడు, అమరావతి, మల్లేశం, రామచంద్రం, నాగిరెడ్డి, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడే గెలవాలి

-బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధుమోహన్ రెడ్డి

**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్**



కాబోయే స్థానిక ఎలక్షన్‌ల్లో బీఆర్ఎస్ నాయకుడే గెలిచేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగం మధుమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలంలోని పందిల్ల, గాంధీనగర్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్థానిక ఎన్నికల్లో గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజులు బీఆర్ఎస్ దేనని అన్నారు. సర్పంచ్ ,ఎంపీటీసీ స్థానాలలో పోటీ చేసేందుకు నాయకులు ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ తిరుపతి రెడ్డి, మండల కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, పందిల్ల మాజీ సర్పంచ్ తోడేటి రమేష్, గాంధీనగర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సటికం సంపత్ , సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక ఆనందం కోసం జీవితాలు నాశనం చేసుకోవద్దు

-అనుమానస్పద ప్రాంతాల్లో నార్కటిక్స్ డాగ్స్ తనిఖీలు
-హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్

**నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్**



యువత తాత్కాలిక ఆనందం కోసం గంజాయి మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణం, పరిసర ప్రాంతాల్లో కిరాణా షాపులు, బేకరీ, టీకొట్లు, పాన్ డబ్బాతో పాటు అనుమానాస్పద ప్రదేశాలలో నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ..గంజాయి ఇతర మత్తుపదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. గంజాయి రహిత జిల్లా చేయడం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్, 1908 లేదా హుస్నాబాద్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**నవతెలంగాణ-రాయపోల్**



విద్యార్థులు స్వీయ అనుభవం ద్వారా ఎంతో నైపుణ్యతను సాధిస్తారని బేగంపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని బేగంపేట ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరోజు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బాధ్యతలను స్వీకరించడంతో విద్యార్థులు ఎంతో సంతోషంగా పాఠశాలకు వచ్చి వారి వారి విద్యాబోధనలను తోటి విద్యార్థులకు అందజేయడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఈఓ అఖిల్, ఎంఈఓ శివ, ప్రధానోపాధ్యాయులు వర్షిని, మిగత ఐదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఒకరోజు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్, సిఆర్పి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

- ఇసుక పోయడం..తరలించడం
- స్వాధీన నిల్వలపై మళ్లీ ఇసుక నిల్వలు
- 8 ట్రాక్టర్ల ఇసుక తరలించుటకు 3 రోజుల అనుమతులు
- అధికారుల చేతివాటమంటూ విమర్శలు

# అనుమతుల ఆసరాతో.. ఇసుక అక్రమ రవాణ



**నవతెలంగాణ-బెజ్జంకి**

ఇసుక మాఫీయదారులు రోజుకోక కొత్త పుంతకు శ్రీకారం చుడుతున్నారు. దోపిడియే పరమావధిగా మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామంలోని పలువురు ట్రాక్టర్ల యాజమానులు వ్యవహరిస్తున్నారు. అధికారులంటే ఈ గ్రామస్తుల దృష్టిలో ఫ్యాన్ కంటే తక్కవే చూస్తున్నారని అపవాదు వినిపిస్తోంది. అధికారులు ఎమైనా ఊరికనే చూసిచూడనట్టు వ్యవహరిస్తున్నారా. వారికందించే తాయిలాలు అందిస్తూనే ఉన్నామని బాహటంగానే ట్రాక్టర్ యాజమానులు చెబుతుండడం చర్చనీయాం శంగా మారింది. రెయింబవళ్లు మోయతుమ్మెద వాగు నుంచి పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో ఎలాంటి అనుమతుల్లేకుండా యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణ సాగుతున్న మండలంలోని అధికారులు పట్టించుకోకపోవడం ట్రాక్టర్ల యజమానులు బాహాటంగా చెబుతున్న మాటలకు నిజమేనని పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలోని ప్రధాన అధికార యంత్రాంగం మాముళ్లతో విధులు నిర్వర్తిస్తున్నారని. సంబంధిత జిల్లా అధికారులు చిత్తశుద్ధితో విచారణ జరిపి చర్యలు చేపట్టాలని అయా రాజకీయ పార్టీల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**స్వాధీన నిల్వలపై..మళ్లీ ఇసుక**

ఈ నెల 6న గుగ్గీల్ల గ్రామ శివారులో అక్రమంగా నిల్వ చేసిన 20 ట్రాక్టర్ల ఇసుక నిల్వలను ఎస్ఐ క్రిష్టారెడ్డి స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలకు తహసీల్దార్ అధికారులకు సిఫారసు చేశారు. 7న గిర్దావర్ సమక్షంలో 8 స్వాధీన ఇసుక నిల్వలకు రూ.8 వేలకు వేలం నిర్వహించి 8,9,10 వరకు మూడు భారీ వాహనాలతో ఇసుక నిల్వల తరలించుటకు అనుమతులు జారీ చేశారు. 20 ట్రాక్టర్ల ట్రిప్పులు స్వాధీనం చేసుకుంటే 8 ట్రాక్టర్ల ట్రిప్పులకు వేలం నిర్వహించడం గమనార్హం.

**అనుమతుల ఆసరాతో భారీగా తరలింపు..**

అధికారులు అనుమతులు జారీ చేసిన మరుక్షణం నుంచి వేలం దక్కించుకున్న యాజమాని 8 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను గత 2 రోజులుగా భారీ వాహనాలతో రెయింబవళ్లు ఇతర ప్రాంతాలకు తరలించడం అధికారులు చేతివాటం ప్రదర్శించారనడానికి సాక్ష్యంగా నిలుస్తోంది. వేలంలో రూ.8 వేలకు ఇసుక నిల్వలను దక్కించుకుని రూ. 8 లక్షల విలువ చేసే ఇసుకను మాఫీయదారుడు తరలిపోవడం అధికారుల అండతోననే స్పష్టమవుతోంది.

**అధికారులే అక్రమ ఇసుక నిల్వల ఏర్పాటు..**

తమ మాముళ్ల కక్కుర్తికి అధికారులే అక్రమ ఇసుక నిల్వలు ఏర్పాటు చేయించి తూతూ మంత్రంగా ఇసుక నిల్వలను స్వాధీనం చేస్తున్నారు. చేతివాటం ప్రదర్శించి వేలంలో తక్కువ ధరకు వేలం నిర్వహించి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలను పాతరేసి ఎవరైతే ఎక్కువగా మాముళ్లు అందజేస్తారో వారికి వేలం అంటగడుతూ అనుమతుల పేరునా భారీగా అక్రమ ఇసుక రవాణకు వత్తాసు పలుకుతున్నారు. మండల అధికార యంత్రాంగం వివక్ష చూపుతూ అందినకాడికి దోపిడి చేస్తున్నారు. మండల అధికార యంత్రాంగంపై జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టి మామూళ్ల మత్తును అరికట్టాలి.

-బాబు,గ్రామస్తుడు బెజ్జంకి.

## మంజూరి పత్రాలు అందజేసిన వారి పనులు ప్రారంభించాలి

**నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్**



జిల్లా కలెక్టరేట్‌లో ఎంపీడీఓ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్‌బీ ఇంజనీర్ అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జనవరి 26న మండలాల వారిగా ఎంపిక చేసిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పత్రాల పంపిణి దాదాపు 2543 మందికి అందజేశామని తెలిపారు. గ్రామాల్లో గ్రామ స్పెషల్ అధికారుల సమక్షంలో ఎంపీడీఓల నేతృత్వంలో పంచాయతీ సెక్రటరిలతో అసలైన లబ్ధిదారులకు అందించేందుకు మరియొకసారి లబ్ధిదారులతో చర్చించి వారి ఎంపిక స్థలంలో ఇంజనీరింగ్ ఏఈలతో ఇందిరమ్మ మాడల్ హౌసింగ్ మ్యాప్‌ను చుపించి పనులు మొదలయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వారికి ఆయా స్థాయి ప్రకారం పూర్తైన విధంగా ఏఈలు ఎంబి రికార్డు చెసి అప్లోడ్ చేస్తే డబ్బులు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియకు ఎంపిడిఓ నోడల్ అధికారి, ఇంజనీర్ ఏజెన్సీ పంచాయతీ రాజ్ వారు ఉంటారని తెలిపారు. జిల్లాల్లో ప్రోగ్రెసివ్‌లో ఉన్న పిఎచ్‌సి, సబ్ సెంటర్ పనులను త్వరగా పూర్తి చెయ్యాలని తెలిపారు. స్థల సేకరణ కోరకు ఆర్డీఓలను సంప్రదించాలని ఇంజనీర్ శాఖ అధికారులకూ తెలిపారు. అలాగే మండలానికో మాడల్ ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం కోరకు స్థలాన్ని సేకరణ చేసి మాడల్ హౌస్ త్వరగా పూర్తైయ్యేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశం లో హౌసింగ్ పిడి దామోదర రావు, డిఏంఅండ్‌ఎచ్‌ఓ పల్విన్ కుమార్, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డిఈ చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన వద్దు.. ప్రశాంతంగా రాయండి

- ఉత్తమ ఫలితాలు సాధించండి
- డీఐఈఓ రవీందర్ రెడ్డి



**నవతెలంగాణ-దుబ్బాక**

మార్చి 5 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,విద్యార్థులు ఆందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని సిద్ధిపేట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి (డీఐఈఓ) కే.రవీందర్ రెడ్డి సూచించారు. ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి, కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రయోగం పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోమవారం దుబ్బాక లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్ కళాశాలల్ని ఆయన సందర్శించి ప్రాక్టికల్స్ జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఈనెల 3 నుంచి 22 వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ జరుగుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 62 కేంద్రాల్లో 11,090 విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. ఆయన వెంట జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు గంగాధర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి చీఫ్ సూపరింటెండెంట్ శివకుమార్,పలువురు కళాశాల సిబ్బంది ఉన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీలకు సన్మానం

**నవతెలంగాణ-నంగునూరు**

జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన గట్ల మల్యాల విద్యార్థులను గ్రామ మాజీ సర్పంచ్ తిప్పని రమేశ్, గాండ్ల రమేశ్, కుసుంబ రాజేశం, మంగళారపు వెంకటేశ్‌లు ఘనంగా సన్మానించారు. జనవరి 29, 30, 31 తేదీల్లో మెదక్ జిల్లాలోని తూప్రాన్‌లో జరిగినటువంటి 68వ ఎస్జీఎఫ్ఐ అండర్-14 సాఫ్ట్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు గట్ల మల్యాల ఉన్నత పాఠశాలకు చెందిన బానోతు ఈశ్వరి 8వ తరగతి, ధరావత్ అను 9వ తరగతి ఎంపికయ్యారు. ఈ విద్యార్థులు ఈనెల 13 నుంచి 16 వరకు మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రమేశ్ తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చినటువంటి వ్యాయామ ఉపాధ్యాయులు డి.రాజ్ కుమార్ సైతం అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయంలో వేలం పాటకు అనూహ్యస్పందన

**నవతెలంగాణ-సిద్దిపేటరూరల్**

నారాయణరావుపేట మండల కేంద్రంలోని బుగ్గ రాజేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం డివిజన్ ఇన్స్పెక్టర్ విజయ లక్ష్మి, ఆలయ చైర్మెన్ బాగన్న గారి కరుణాకర్ కార్యనిర్వహణ అధికారి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చిన వేలం పాటకు అనూహ్య స్పందన లభించింది. ఆరు రోజులపాటు కొబ్బరికాయల అమ్మకం చేసుకోవడానికి రూ.46 వేలకు పాట పాడగా, ఒక ఏడాది వరకు కొబ్బరికాయల అమ్మకం చేసుకోవడా నికి రూ. 2,33,000 పాట పలికింది. అలాగే సైకిల్ బైక్ స్టాండింగ్ పార్కింగ్ కోసం ఆరు రోజులకు గాను రూ.55వేలు పలకగా, నూనె గురుగులు అమ్మకంకు రూ.27వేలు, లడ్డు పులిహోరకు రూ.43వేలు, కొబ్బరి చిప్పలకు ఏడాది పాటు రూ.22వేలు పలికింది. మొత్తంగా రూ.నాలుగు లక్షల 25 వేల వచ్చిందని తెలిపారు.



## నోరి పురస్కారం అందుకున్న మంచినీళ్ల సరస్వతి

**నవతెలంగాణ-సిద్ధిపేట**



నోరినరసింహ్మ శాస్త్రిగారి126వ జయంతి సందర్భంగా ఆదివారం నోరినరసింహ్మశాస్త్రీ చారిట్రబుల్ ట్రస్టు హైదరాబాదు వారు సాహిత్య రంగంలో సేవలందిస్తున్న సిద్దిపేటకు చెందిన మంచినీళ్ళ సరస్వతీ రామశర్మకు పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు కవులు అభినందించారు.

## ఎన్ఎమ్ఎమ్ఎస్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**నవతెలంగాణ-కోహెడ**



మండల కేంద్రంలోని జేడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన నలుగురు విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాల రోషిప్‌కు ఎంపికైనట్లు సోమవారం పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు మహమ్మద్ మహమూద్ తెలిపారు. పాఠశాలకు చెందిన జె. వేదాక్షరి, బీ. దీక్షిత, బి.శ్రీశాంక, ఎండీ సగీరా తబస్సూమ్‌లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారన్నారు. దీంతో ఇంటర్మీడి యట్ వరకు స్కాలర్‌షిప్‌ను పొందేందుకు అర్హత సాధించారని పేర్కోన్నారు. రానున్న రోజుల్లో మరింత ప్రతిభ కనబరిచి మంచి స్థాయికి ఎదగాల ని ఆకాం క్షించారు. ఎంపికైన విద్యార్థును ఉపాధ్యా యు లు, విద్యార్థులు, అభినందించారు. అలాగే మండలం లోని బస్వాపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన బూరుగుల రిషిత ఎంపికయ్యారు.

## హరీశ్‌రావు లేఖకు స్పందించిన కేంద్ర మంత్రి గడ్కరి

**నవతెలంగాణ-నంగునూరు**

సిద్దిపేట-ఎల్కతుర్తి జాతీయ నిర్మాణంలో భాగంగా సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలం రాజ్ గోపాల్ పేట గ్రామం వద్ద సెంట్రల్ లైటింగ్, ఫుట్ పాత్‌తో కూడిన డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని ఇటీవల మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి లేఖ వ్రాసారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించి హరీశ్ రావుకు గడ్కరి తిరిగి లేఖ వ్రాసారు. మీరు లేఖలో వ్రాసిన ఆ గ్రామంలో ఫుట్ పాత్ నిర్మాణం చేపట్టాలని కోరారని. వాటి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించామని చెప్పారు. ఈ సందర్భంగా లేఖకు స్పందించి గడ్కరికి, హరీశ్ రావు ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

**నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్**



గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రిపరేషన్‌లో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి సమక్షంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, ఈ డిస్టిక్ మేనేజర్ ఆనంద్ గ్రామపంచాయతీ మొదటి విడత, రెండో విడత ఎన్నికల పోలింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులను మండలాల వారీగా మొదటి విడత ర్యాండమైజేషన్ నిర్వహించి మొదటి విడత 14 మండలాలకు 2750 మంది పోలింగ్ అధికారులు, 3342 మంది అధర్ పోలింగ్ అధికారులను, రెండవ విడత 12 మండలాలకు 2659 మంది పోలింగ్ అధికారులు, 3115 మంది, ఇతర పోలింగ్ అధికారులు మొత్తం 11867 మంది అధికారులను కేటాయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ఎన్నికల విధులపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎన్నికల మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, జిల్లా పంచాయితీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో తగినంత ఎరువుల నిలువలు

- జిల్లా వ్యవసాయ అధికారి రాధిక



**నవతెలంగాణ-సిద్ధిపేట**

సిద్ధిపేట జిల్లాలో ఎరువుల రైతులకు అవసరమగు నిలువలు ఉన్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక తెలిపారు. సోమవారం ఎరువులపై అధికారులు, సిబ్బందితో ఎరువుల నిలువలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సిద్ధిపేట జిల్లాలో ప్రస్తుతం 24,441.17 మెట్రిక్ టన్నుల వివిధ ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఇందులో యూరియా, డీఏపీ, కాంప్లెక్స్, ఎంఓపీ, ఎస్ఎస్‌పీ ఎరువులు ఉన్నాయని తెలిపారు. యూరియా 9,834.40, డీఏపీ 927.68, కాంప్లెక్స్ 11,224.26, ఎంఓపీ 2,191.58, ఎస్ఎస్‌పి 263.25 మెట్రిక్ టన్నుల నిలువలు ఉన్నాయన్నారు. డీలర్లు వద్ద 14,511.13, సొసైటీల వద్ద 5,697.80, మార్క్‌ఫెడ్ వద్ద 3,288, కంపెనీ గోడౌన్‌ల్లో 943.24 మెట్రి టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ప్రస్తుత అవసరాలను తీర్చడానికి తగినంత ఎరువుల నిల్వ ఉందని, రైతులు తమ అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవాలని కోరారు.

## ఇబ్బందులకు గురిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి

- భాదితుడు సంపత్ ఆవేదన



**నవతెలంగాణ-కొమురవెల్లి**

మండలంలోని అయినాపూర్ గ్రామంలో మూడు నెలల క్రితం ఇంటి నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ కార్యదర్శి నుంచి పర్మిషన్ తీసుకొని ఇంటినీ నిర్మిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం తాగు నీటికి నల్లా కలెక్షన్ కోరకు అనుమతులు అడిగితే ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితుడు దీకొండ సంపత్ సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ..గత కొన్ని రోజులుగా తాగునీటి కోసం నల్లా కలెక్షన్ పర్మిషన్ ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి బాలరాజును పలు మార్లు కోరిన పర్మిషన్ ఇవ్వకుండా, ఇంటి నిర్మాణానికి ఇచ్చిన పర్మిషన్‌ను రద్దు చేస్తానని బెదిరిస్తున్నాడని తెలిపాడు. వెంటనే ఉన్నత అధికారులు స్పందించి తనకు నల్లా కలెక్షన్ ఇప్పించాలని కోరారు. ఈవిషయమై కార్యదర్శి బాలరాజును వివరణ కోరగా అతడు నిర్మిస్తున్న ఇల్లు నిబంధనలకు విరుధంగా ఉందని, ఇంతకు ముందే అతనికి పలుమార్లు నోటీసులు జారీ చేశామని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉంటూ ఎన్నికల్లో పాల్గొనాలి

- హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్



**నవతెలంగాణ-చేర్యాల**

రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామంలో ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉంటూ ఎన్నికల్లో పాల్గొనాలని, ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్ ప్రజలకు సూచించారు. మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం ఎస్సీ ఎస్టీ కేసులో ఏసీపీ విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామంలో ప్రజల రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సీఐఎల్. శ్రీను, ఎస్ఐ పి.నీరేశ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ సేవల అవగాహనపై ర్యాలీ

**నవతెలంగాణ-సిద్దిపేట**

యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటిరసి ఎంఎస్ఎంఈ, సైబర్ ఫ్రాడ్స్ ట్రాఫిక్ జాగ్రత్తల మీద రీజనల్ బ్యాంక్ నుంచి ప్రశాంత్ నగర్ వరకు బ్యాంకు ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ హెడ్ ఈడ వికాస్, డిప్యూటీ రీజినల్ హెడ్ సంజయ్ చౌదరి, లీడ్ బ్యాంకు మేనేజర్ హరిబాబులు మాట్లాడుతూ..బ్యాంకు రుణ సదుపాయాలు, పథకాలు, యూనియన్ బ్యాంక్ చిన్న తరహా పరిశ్రమలకు వ్యాపారంలో కనీస రుణ పరిధి రూ.50లక్షల నుంచి రూ.5 కోట్ల వరకు ఎటువంటి సెక్యూరిటీ లేకుండా రుణాలు కేవలం పర్సనల్ గ్యారెంటీ పైన ఇవ్వబడునని, సీసీ, టర్మ్ లోను సదుపాయం కలదు అని ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో ఎంఎల్‌పీ, హెడ్ గుగులోత్ గోపి, ఆల్ డిపార్ట్మెంట్ హెడ్‌లు, లోకల్ బ్యాంక్ మేనేజర్, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

